# అఖండ భూమి
AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక

పచురణ: కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 04 సంచిక : 47 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08, మంగళవారం 14-04-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,




## జగిత్యాల సభను జయప్రదం చేయాలి



హెర్ముజ్‌ను దిగ్బంధిస్తాం.. ఇరాన్‌తో చర్చలు విఫలం కావడంతో ట్రంప్ హెచ్చరిక

# తిరుమల భక్తులకు గుడ్ న్యూస్

- ➢18న జులై నెల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల కోటా విడుదల
- ➢21న ఉదయం 10 గంటలకు కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవా టికెట్లు
- ➢23న ఉదయం 10 గంటలకు అంగప్రదక్షిణం కోటా



తిరుమలకు ఎప్పుడెప్పుడు వెళ్లి శ్రీవారిని దర్శించుకుందామా అని అనుకునే వారికి టీటీడీ గుడ్ న్యూస్ అందించింది. జులై నెలకు సంబంధించి శ్రీవారి ఆర్జిత సేవలైన సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన కోటాను - మిగతా 2 లో

# చార్‌ధామ్ లో పెరిగిన పూజా రుసుములు

- ❖తొలిసారిగా రూ.11 లక్షల మెగా పూజ
- ❖త్వరలో చార్‌ధామ్ యాత్ర ప్రారంభం
- ❖ఈ క్రమంలో కీలక నిర్ణయం తీసుకున్న కేదార్‌నాథ్, బద్రీనాథ్ టెంపుల్ కమిటీ (బీకేటీసీ)
- ❖పూజా రుసుములు పెంచుతున్నట్లు వెల్లడి



మరికొద్ది రోజుల్లో చార్‌ధామ్ యాత్ర ప్రారంభం కానున్న నేపథ్యంలో బద్రీనాథ్, కేదార్‌నాథ్ టెంపుల్ కమిటీ (బీకేటీసీ) కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆలయాల్లో సాధారణ, ప్రత్యేక పూజల రుసుములను 5-10 శాతం వరకు పెంచుతున్నట్లు ప్రకటించింది. అలాగే రూ.11 లక్షల విలువైన ఒక ప్రత్యేకమైన - మిగతా 2 లో

## ఏపీలో 'పుర' పోరుకు సన్నాహాలు



- పునర్విభజనతో పెరగనున్న డివిజన్లు, వార్డులు
- పురపాలక ఎన్నికల నిర్వహణకు ముందస్తు ఏర్పాట్లు
- 13 నగరాలు, 87 పట్టణాల్లో మొదలైన పునర్విభజన
- కొత్తగా పెరగనున్న 772 డివిజన్లు, వార్డులు

రాష్ట్రంలో పురపాలక ఎన్నికల నిర్వహణకు ముందస్తు ఏర్పాట్లు మొదలయ్యాయి. 13 నగరపాలక సంస్థలు, 87 పురపాలక సంఘాలు, నగర పంచాయతీల్లో - మిగతా 2 లో

## అమరావతి బిల్లుకు రాజముద్ర



- ➢రాష్ట్రపతి ముర్ముకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి లోకేశ్, ఎంపీలు
- ➢ఇటీవల పార్లమెంటు ఉభయ సభల్లో అమరావతి చట్టబద్ధత బిల్లుకు ఆమోదం
- ➢రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఏపీ మంత్రి నారా లోకేశ్ భేటీ

రైతుల త్యాగాలను, సీఎం చంద్రబాబు నాయకత్వాన్ని రాష్ట్రపతి ప్రశంసించారని లోకేశ్ వెల్లడి అమరావతి ప్రస్థానంపై రూపొందించిన కాఫీ టేబుల్ బుక్‌ను - మిగతా 2 లో

## పారిశ్రామిక విధానంలో

# ఏపీ దూకుడు

### ఆశ్చర్యపోయిన కేంద్ర ఉక్కు శాఖ కార్యదర్శి

- ▶▶పరిశ్రమల ఏర్పాటులో నిబంధనల సరళీకరణపై సీఎం చంద్రబాబు సమీక్ష
- ▶▶800కు పైగా ఉన్న రూల్స్‌ను 100 లోపునకు తగ్గించాలని అధికారులకు ఆదేశం
- ▶▶మే నెలాఖరులోగా డీ-రెగ్యులేషన్ ఫేజ్-2 అమలుకు ఆర్డినెన్స్ జారీకి సూచన
- ▶▶'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానమే తమ లక్ష్యమని స్పష్టం చేసిన ముఖ్యమంత్రి
- ▶▶డీ-రెగ్యులేషన్ ఫేజ్-3లో ఏఐ, టెక్నాలజీ వినియోగించాలని కేంద్రానికి సీఎం సూచన



2లో

ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక ప్రగతికి ఊతమిచ్చే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పరిశ్రమల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేసేందుకు, అనవసర నిబంధనలను తొలగించేందుకు ఉద్దేశించిన కేంద్ర ప్రభుత్వ డీ-రెగ్యులేషన్ ఫేజ్-2 ప్రతిపాదనలపై సోమవారం ఆయన ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. కేంద్ర ఉక్కు శాఖ కార్యదర్శి సందీప్ పౌండ్రిక్ నేతృత్వంలోని ప్రతినిధి బృందంతో పాటు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఇతర ఉన్నతాధికారులతో చంద్రబాబు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా, పారిశ్రామిక అనుమతుల్లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతూ పలు ఆదేశాలు జారీ చేశారు.

ఏపీ స్పీడ్ బాగుంది!

రాష్ట్ర ప్రభుత్వ వేగాన్ని, ఆలోచనా విధానాన్ని చూసి కేంద్ర ఉక్కు శాఖ కార్యదర్శి సందీప్ పౌండ్రిక్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. తాము ప్రతిపాదించిన దానికంటే రాష్ట్రం ఎంతో ముందుందని ప్రశంసించారు.

# పార్లమెంటు కొత్త చరిత్ర లిఖించడానికి చేరువలో ఉంది

- ▶▶నారీ శక్తి వందన్ సమ్మేళన్‌లో ప్రధాని కీలక వ్యాఖ్యలు
- ▶▶మహిళా రిజర్వేషన్ బిల్లు 21వ శతాబ్దపు పెద్ద నిర్ణయం
- ▶▶2029లోగా అమలు చేయాలని లక్ష్యం
- ▶▶న్ని పార్టీల సహకారం అవసరమని మోదీ పిలుపు
- ▶▶రాజకీయాలను పక్కనపెట్టి సహకరించాలని మోదీ పిలుపు
- ▶▶మహిళలకు తోడుగా ఉండే విధంగా!



2లో

దేశం కొత్త చరిత్రను లిఖించడానికి అతి చేరువలో ఉందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. 21వ శతాబ్దంలో అతి కీలకమైన నిర్ణయాల్లో ఒకటిగా నిలిచే మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేసేందుకు భారత్ సిద్ధమవుతోందని చెప్పారు. ఢిల్లీలో నిర్వహించిన నారీ శక్తి వందన్ సమ్మేళన్ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన, ఈ నిర్ణయం పూర్తిగా మహిళల సాధికారతకు అంకితమైందని స్పష్టం చేశారు.

## కష్టకాలంలో భారత్ మాకు అండగా నిలిచింది: ఇరాన్

- ➢ఇరాన్ సుప్రీం లీడర్ ప్రతినిధి అబ్దుల్ మజీద్ హకీమ్ కీలక కామెంట్స్
- ➢భారత్ చూపిన ఆదరణకు కృతజ్ఞతలు తెలిపిన టెహ్రాన్ నేత
- ➢హోర్ముజ్ జలసంధిపై కూడా అబ్దుల్ మజీద్ హకీమ్ ఇలాహి మాట్లాడారు





యుద్ధ సమయంలో భారత ప్రభుత్వం, ఇక్కడి ప్రజలు తమకు మద్దతుగా నిలిచారని ఇరాన్ పేర్కొంది. భారత్ చూపిన ఆదరణపై హర్షం వ్యక్తం చేసింది. అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్త దాడుల్లో మరణించిన ఇరాన్ సుప్రీం లీడర్ - మిగతా 2 లో

## తుర్కియే నుంచి బిలియన్ డాలర్లు


### అందమైన అమ్మాయి భార్యగా కావాలి: ఉగాండా ఆర్మీ చీఫ్ వింత డిమాండ్



ఉగాండా చీఫ్ ఆఫ్ డిఫెన్స్ ఫోర్సెస్, దేశాధ్యక్షుడు యోవేరి ముసెవెని కుమారుడైన ముహూజీ కైనెరుగబా, తుర్కియే ముందు కొన్ని సంచలన, విచిత్రమైన డిమాండ్లను ఉంచారు. తుర్కియే తమకు 1 బిలియన్ డాలర్లు చెల్లించాలని, అదనంగా ఆ దేశంలో అత్యంత అందమైన అమ్మాయిని తనకిచ్చి వివాహం చేయాలని ఆయన కోరడం

## కరోనా రెండో డోస్ నన్ను చంపేసినంత పనిచేసింది

### ఎలాన్ మస్క్ సంచలన వ్యాఖ్యలు





టెస్లా అధినేత ఎలాన్ మస్క్ చేసిన ఒకే ఒక్క పోస్ట్ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా కొవిడ్ వ్యాక్సిన్‌పై కొత్త చర్చకు దారితీసింది. ఫైజర్ కంపెనీకి చెందిన కొవిడ్ వ్యాక్సిన్ రెండో డోసు తీసుకున్నప్పుడు అది తనను చంపేసినంత పనిచేసిందని, ఆసుపత్రిలో చేరాల్సి వస్తుందేమోనని భయపడ్డానని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. జర్మనీ పార్లమెంటులో - మిగతా 2 లో

## కేసీఆర్ కు మంత్రి సీతక్క

# లీగల్ నోటీసులు

- ➢48 గంటల్లోకి ఆ పోస్టులు తొలగించాలని డిమాండ్
- ➢బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు మంత్రి సీతక్క లీగల్ నోటీసులు
- ➢అంగన్ వాడీ ఫోన్ల కొనుగోలు విషయంలో నిరాధార ఆరోపణలు చేస్తున్నారని మండిపాటు
- ➢48 గంటల్లో పోస్టులు తొలగించి క్షమాపణలు చెప్పాలని నోటీసులు



అంగన్ వాడీలకు మొబైల్ ఫోన్ల కొనుగోలుపై ఆరోపణలు విషయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు తెలంగాణ మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క లీగల్ నోటీసులు పంపారు. నిరాధార - మిగతా 2 లో

# ఇదెక్కడి దరిద్ర రాజకీయం..!..

- ▶▶సీఎం రేవంత్ ప్రభుత్వంపై పోచారం శ్రీనివాస్ రెడ్డి ఫైర్.. వీడియో..
- ▶▶అసలు తెలంగాణలో పాలన నడుస్తుందా అంటూ గరం గరం అయ్యారు.
- ▶▶కాంగ్రెస్ ప్రభుత్వంకు పోచారం చివాట్లు..
- ▶▶కాళ్లు పట్టుకొవాలా అంటూ ఫైర్..
- ▶▶ఫ్లిప్‌కార్ట్‌లో మోటో +35 5+పై భారీ ఆఫర్స్.. రూ.4 వేల లోపే కొనే ఛాన్స్!



2లో

సీనియర్ నేతను మంత్రిగా పనిచేసిన తన ఫోన్ కాల్ ను సైతం తెలంగాణ మంత్రులు లేపడంలేదని పోచారం శ్రీనివాస్ రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాజకీయాలు సమ్మర్ లో మరింత హీట్ ను పెంచుతున్నాయి. ఇప్పటికే జీవన్ రెడ్డి అంశం కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య పెద్ద రచ్చగా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వంపై జీవన్ రెడ్డి ఆరోపణల అస్త్రాలను సంధిస్తునే ఉన్నారు. ముఖ్యంగా రేవంత్ రెడ్డి టార్గెట్ గా చేసుకుని ఏపీపారేస్తున్నారు. రేవంత్ పాలనతో కాంగ్రెస్ గ్రాఫ్ దిగజారిందన్నారు. పీసీసీ కూడా రేవంత్ రెడ్డి కనుసన్నల్లో పనిచేస్తుందన్నారు. ఈ రచ్చ కొనసాగుతుండగానే నిజామాబాద్ జిల్లా బాన్సువాడ ఎమ్మెల్యే, మాజీ మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో మరింత అగ్నికి ఆజ్యం పోసేలా మారాయి. ముఖ్యంగా వర్ని మండలం సిద్ధాపూర్ రిజర్వాయర్‌ను ఆయన పరిశీలించారు. ఈ క్రమంలో పెండింగ్ బిల్లులు ఎందుకు విడుదల చేయడం లేదని రాష్ట్ర ప్రభుత్వం పై మండిపడ్డారు. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడం వల్ల పనులు ఆగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిధుల విడుదలపై తెలంగాణ మంత్రులకు ఫోన్ లు చేసిన పట్టించుకొవడంలేదన్నారు. ఈ వయసులో వారి కాళ్లు పట్టుకొవాలా అంటూ ఫైర్ అయ్యారు. తెలంగాణలో ప్రభుత్వం పాలన నడుస్తుందా అంటూ అనుమానం వ్యక్తం చేశారు. తాను గతంలో ప్రజా ప్రతినిధుల

# కేసీఆర్ కు మంత్రి సీతక్క లీగల్ నోటీసులు

**మొదటిపేజీ తరువాయి** – ఆరోపణలు చేస్తూ తన ప్రతిష్ఠకు భంగం వాటిల్లేలా బీఆర్ఎస్ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారని ఆమె నోటీసుల్లో పేర్కొన్నారు. అంగన్ వాడీలకు మొబైల్ ఫోన్ల కొనుగోలు ప్రక్రియను తెలంగాణ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్ నిర్వహించిందని సీతక్కతెలిపారు. టెండర్ వాల్యుయేషన్ కమిటీ నిర్ణయాల ప్రకారం కాంట్రాక్ట్ ఇచ్చినట్లు ఆమె నోటీసుల్లో పేర్కొన్నారు. ఇందులో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. మొత్తం టెండర్ విలువ రూ.44 కోట్లు ఉంటే అందులో రూ.30 కోట్ల అవినీతి జరిగిందని ఆరోపణలు చేస్తున్నారని.. తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అధికారిక సోషల్ మీడియాలో దుష్ప్రచారానికి కేసీఆర్ బాధ్యత వహించాలని సీతక్క డిమాండ్ చేశారు. 48 గంటల్లో పోస్టులు తొలగించి కేసీఆర్ క్షమాపణ చెప్పాల్సిందేనని ఆమె పేర్కొన్నారు. లేదంటే సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకుంటానని లీగల్ నోటీసులో సీతక్క వెల్లడించారు. సెల్‌ఫోన్ల ద్వారానే అంగన్ వాడీ టీచర్లు విధులు నిర్వహించాల్సి ఉండటంతో వాటి అవసరం ఎంతో ఉంది. అయితే సెల్ ఫోన్ల కొనుగోలు విషయంలో 30 కోట్ల అవినీతి జరిగిందని బీఆర్ఎస్ పార్టీ ఆరోపిస్తూ ప్రభుత్వంపై పలు విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా తనపై అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని, ప్రతిష్ఠకు భంగం కలిగే విధంగా సోషల్ మీడియాలో పోస్టులు చేస్తున్నారని వాటిని తొలగింటి, క్షమాపణలు చెప్పాల్సిందేనని బీఆర్ఎస్ అధినేతకు సీతక్క నోటీసులు పంపించారు.

# ఇదెక్కడి దరిద్ర రాజకీయం.!.

**మొదటిపేజీ తరువాయి** – సమస్యల కోసం అర్ధరాత్రి ఫోన్ వచ్చినా స్పందించినట్లు చెప్పుకొచ్చారు. ప్రజల కోసం పనిచేసే నేతల ఫోన్‌లను కూడా లిఫ్ట్ చేయకపోవడం సరైన పద్ధతి కాదని తీవ్రస్థాయిలో మండిపడ్డారు.బఇదెక్కడి దరిద్ర రాజకీయాలు అంటూ సీఎం రేవంత్ రెడ్డి పాలనను మాజీ మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డి తూర్పార బట్టారు. ఈ క్రమంలో కొంత మంది ఈ వ్యాఖ్యలపై పోచారం తిరుగుబాటు బావుటా ఎగరేశారా ఏంటీ అంటూ కొత్త ప్రచారం తెర మీదకు తీసుకొచ్చారు. మరికొంత మంది జీవన్ రెడ్డి ఇటీవల పోచారం శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ ప్రభుత్వంకు ఏంసలహా ఇచ్చారంటూ సెటైర్ లు వేశారు. అందుకే ఏదో హడావిడి చేస్తున్నారని అంటున్నారు.

# తుర్కియే నుంచి బిలియన్ డాలర్లు..

**మొదటిపేజీ తరువాయి** – అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది. ఈ డిమాండ్లను 30 రోజుల్లోగా నెరవేర్చకపోతే ఉగాండాలోని తుర్కియే రాయబార కార్యాలయాన్ని మూసివేస్తామని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. సోమాలియాలో మౌలిక సదుపాయాలు, వ్యాపార ప్రాజెక్టుల ద్వారా టర్కీ భారీగా లాభాలు ఆర్జిస్తోందని, కానీ ఆ ప్రాంతంలో భద్రతా భారాన్ని మాత్రం ఉగాండా మోస్తోందని కైనెరుగబా 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఆరోపించారు. గత రెండు దశాబ్దాలుగా ఆఫ్రికన్ యూనియన్ మిషన్లలో భాగంగా ఉగాండా దళాలు సోమాలియాలో అల్-ఖైదాతో సంబంధమున్న అల్-షబాబ్ ఉగ్రవాద సంస్థపై పోరాడుతున్నాయని గుర్తుచేశారు. "వెన్నుపోటు పొడిచే స్నేహితుడు ఎవరికి కావాలి?" అని ప్రశ్నించారు. భద్రతా కారణాల దృష్ట్యా ఉగాండా పౌరులు తుర్కియేకి వెళ్లవద్దని ఆయన సూచించారు. ఇదే సమయంలో ఇజ్రాయెల్‌కు మద్దతుగా ఆయన మరో వివాదాస్పద ప్రకటన చేశారు. "దేవుడైన జీసస్ క్రైస్ట్ పవిత్ర భూమిని రక్షించడానికి, నా ఆధ్వర్యంలో లక్ష మంది ఉగాండా సైనికులను ఇజ్రాయెల్‌కు పంపడానికి నేను సిద్ధంగా ఉన్నాను" అని ప్రకటించారు. కైనెరుగబా ఇలాంటి విచిత్రమైన ప్రకటనలు చేయడం ఇదే మొదటిసారి కాదు. 2022 అక్టోబర్‌లో ఇటలీ ప్రధానమంత్రి జార్జియా మెలోనీని వివాహం చేసుకునేందుకు ప్రతిఫలంగా 'భూమిపై అత్యంత అందమైనవి'గా వర్ణించిన 100 అంకోలే ఆవులను ఇస్తానని బహిరంగంగా ప్రకటించి ఆయన వార్తల్లో నిలిచారు.

# కరోనా రెండో డోస్ నన్ను చంపేసినంత పనిచేసింది

ఫైజర్ మాజీ సైంటిస్ట్ ఒకరు చేసిన ఆరోపణల వీడియోను షేర్ చేస్తూ మస్క్ ఈ వ్యాఖ్యలు చేయడంతో వివాదం రాజుకుంది.

**నిపుణులు ఏమంటున్నారు?**

అయితే, స్టెర్జ్ లెక్క ఒక అంచనా మాత్రమేనని, అది శాస్త్రీయంగా నిరూపితమైన అధ్యయనం కాదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. వ్యాక్సిన్ తీసుకున్న తర్వాత జరిగిన మరణాలన్నీ వ్యాక్సిన్ వల్లే జరిగాయని చెప్పలేమని, అమెరికాలోని రిపోర్టింగ్ విధానానికి సంబంధించిన గుణకాన్ని జర్మనీకి వర్తింపజేయడం సరికాదని విశ్లేషకులు అంటున్నారు. మరోవైపు, వ్యాక్సిన్ల ప్రయోజనాలు వాటి రిస్కుల కంటే చాలా ఎక్కువని యూరోపియన్ మెడిసిన్స్ ఏజెన్సీ వంటి సంస్థలు స్పష్టం చేస్తున్నాయి. కొవిడ్ సోకడం వల్ల గుండె సంబంధిత సమస్యలు (మయోకార్డైటిస్) వచ్చే ప్రమాదం, వ్యాక్సిన్ వల్ల వచ్చే ప్రమాదం కంటే 10 రెట్లు ఎక్కువని స్టాన్‌ఫోర్డ్ మెడిసిన్ అధ్యయనం పేర్కొంది.

# అమరావతి బిల్లుకు రాజముద్ర

**మొదటిపేజీ తరువాయి** – రాష్ట్రపతికి అందజేత ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతికి శాశ్వత చట్టబద్ధత కల్పిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాజముద్ర వేయడం చరిత్రాత్మకమని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షను నెరవేర్చిన రాష్ట్రపతికి కృతజ్ఞతలు తెలిపేందుకు, మంత్రి లోకేశ్ నేతృత్వంలోని ఎన్డీఏ ఎంపీల బృందం సోమవారం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ఆమెను మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ చారిత్రక నిర్ణయంతో "మా రాష్ట్రం ఆంధ్రప్రదేశ్-మా రాజధాని అమరావతి" అని ప్రతి ఆంధ్రుడు గర్వంగా చెప్పుకునేలా చేశారని వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. మాస్టర్ ప్లాన్, పర్యావరణ హిత నిర్మాణాల విశేషాలతో కూడిన పుస్తకాన్ని రాష్ట్రపతికి అందజేశారు.

రైతుల త్యాగఫలం అమరావతి

రాజధాని నిర్మాణం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపుతో రైతులు కేవలం 58 రోజుల్లో 34 వేల ఎకరాల భూములను స్వచ్ఛందంగా త్యాగం చేశారని లోకేష్ రాష్ట్రపతికి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో వారిపై దాడులు జరిగినా, అక్రమ కేసులు బనాయించినా వెనకడుగు వేయకుండా శాంతియుతంగా ఉద్యమం కొనసాగించారని వివరించారు.

# పారిశ్రామిక విధానంలో ఏపీ దూకుడు

**మొదటిపేజీ తరువాయి** – డీ-రెగ్యులేషన్ ఫేజ్-3ని ఎప్పుడు ప్రారంభిస్తారని సీఎం ఆరా తీయగా, జూన్ నుంచి దానిపై కసరత్తు చేస్తామని సందీప్ పౌండ్రిక్ తెలిపారు. ఫేజ్-3లో టెక్నాలజీ అనుసంధానం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టూల్స్ వినియోగానికి పెద్దపీట వేయాలని చంద్రబాబు సూచించారు. తాము ఇప్పటికే డేటా లేక్, రియల్ టైం డేటా, సీఎఫ్ఎంఎస్, అవేర్-2.0, వాట్సాప్ గవర్నెన్స్ వంటి అధునాతన వ్యవస్థలను వినియోగిస్తున్నామని కేంద్ర బృందానికి వివరించారు.

**800 నిబంధనలు ఇక 100కి కుదింపు**

ప్రస్తుతం పరిశ్రమల ఏర్పాటుకు అడ్డంకిగా ఉన్న 800కు పైగా నిబంధనలను కేవలం 100 లోపునకు కుదించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. అదేవిధంగా, పర్మిషన్లు, లైసెన్సుల సంఖ్యను సింగిల్ డిజిట్‌కు పరిమితం చేయాలని స్పష్టం చేశారు. ఒకసారి రిజిస్ట్రేషన్ చేసుకుంటే అది జీవితకాలం చెల్లుబాటు అయ్యేలా చూడాలని, డబుల్ లైసెన్సింగ్ వంటి పద్ధతులను పూర్తిగా తొలగించాలని సూచించారు. ఈ సంస్కరణలన్నింటినీ మే నెలాఖరులోగా అమల్లోకి తెచ్చేందుకు వీలుగా అవసరమైతే ఆర్డినెన్స్ తీసుకురావాలని ఆదేశించారు. దరఖాస్తు స్వీకరణ నుంచి అనుమతుల జారీ వరకు మొత్తం ప్రక్రియను పూర్తిగా ఆన్‌లైన్ చేయాలని, తద్వారా పారదర్శకతను పెంచాలని నిర్దేశించారు. ఈ మార్పుల వల్ల పరిశ్రమల ఏర్పాటుకు పట్టే సమయంలో 40 శాతం ఆదా కావాలని లక్ష్యంగా నిర్దేశించారు. అయితే, నిబంధనల సరళీకరణ పేరుతో ప్రజల భద్రత, పర్యావరణ పరిరక్షణ వంటి కీలక అంశాల్లో రాజీ పడకూడదని చంద్రబాబు స్పష్టం చేశారు. వేధింపులకు ఆస్కారం లేని విధంగా థర్డ్ పార్టీ తనిఖీలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఫైర్ సేఫ్టీ విషయంలో నేషనల్ బిల్డింగ్ కోడ్ స్థానంలో రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక నిబంధనలు రూపొందించాలని ఆదేశించారు. అటవీ చట్టాలను కూడా వీలైనంత సరళీకృతం చేయాలని కేంద్ర బృందానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, తమ ప్రభుత్వం 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' నుంచి ఒక అడుగు ముందుకేసి 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానాన్ని అమలు చేస్తోందని తెలిపారు. అదే రీతిలో, ప్రజలకు ప్రభుత్వ సేవలను వేగంగా అందించేందుకు 'స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్'ను పాటిస్తున్నామని వివరించారు.

# తిరుమల భక్తులకు గుడ్ న్యూస్

**మొదటిపేజీ తరువాయి** – విడుదల చేయనుంది. దీంతో ఎప్పటి నుంచో బుకింగ్స్? కోసం ఎదురుచూస్తున్న వారికి ఇదో గొప్ప అవకాశం అనే చెప్పాలి. ఈ ప్రక్రియ ఎప్పుడు మొదలవుతుందంటే లాటరీ పద్ధతిలో ఎంపిక : ఈ నెల 18వ తేదీ ఉదయం 10 గంటలకు శ్రీవారి ముఖ్య ఆర్జిత సేవలకు సంబంధించిన టికెట్ కోటాను టీటీడీ విడుదల చేయనుంది. సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన వంటి పవిత్ర సేవల కోసం భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోనున్నారు. ఈ సేవలకు టికెట్లు పొందేందుకు 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. తర్వాత లాటరీ పద్ధతిలో ఎంపికైన భక్తులు 20 నుంచి 22వ తేదీ మధ్యాహ్నం లోపు డబ్బు చెల్లింపు పూర్తి చేసిన వారికి టికెట్లు కేటాయించనున్నారు. ఆన్?లైన్? ఆప్షన్? ఒక వరం : ఈ నెల 21వ తేదీ ఉదయం 10 గంటలకు మరో ప్రత్యేక టికెట్ విడుదల చేయనున్నారు. అందులో కల్యాణం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవలకు సంబంధించిన టికెట్లు అందుబాటులోకి వస్తాయి. భక్తులు తమ ఆధ్యాత్మిక ఆశయాలను ఈ సేవల ద్వారా మరింత బలోపేతం చేసుకునే అవకాశాన్ని దేవస్థానం అందించింది. అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు వర్చువల్ సేవలు, దర్శన స్లాట్ల కోటా విడుదల చేయనున్నారు. ఈ టికెట్లను అక్కడికి వెళ్లి పొందడం కష్టతరంగా మారిన వారికి ఆన్?లైన్? ఆప్షన్? ఒక వరం అనే చెప్పాలి. ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లు : అలాగే, 23వ తేదీ ఉదయం 10 గంటలకు అంగప్రదక్షిణ టికెట్లు, 11 గంటలకు శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ దర్శన టికెట్లు విడుదల అవుతాయి. అంతే కాకుండా, మధ్యాహ్నం 3 గంటలకు వృద్ధులు, దీర్ఘకాలిక అనారోగ్యాలతో బాధపడే భక్తులు, దివ్యాంగుల కోసం ఉచిత ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లు కూడా అందుబాటులోకి వస్తాయి. భక్తులు ఎలాంటి ఇబ్బంది లేకుండా దర్శనం పూర్తి చేసుకోడానికి టీటీడీ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. ముందస్తు బుకింగ్స్? మేలు : 24వ తేదీ ఉదయం 10 గంటలకు, ప్రత్యేక రూ.300 ప్రవేశ దర్శన టికెట్లు విడుదల అవుతాయి. ఆ తర్వాత మధ్యాహ్నం 3 గంటలకు వసతి గదుల బుకింగ్ కోటా ప్రారంభం అవుతుంది. దీన్ని బట్టి, భక్తులు తమ వసతులను ముందుగానే బుక్ చేసుకొని, యాత్రను ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి చేసుకోవచ్చు. ఈ లింక్? ద్వారా బుకింగ్స్? : ఈ సేవా టికెట్లను భక్తులు సులభంగా **https://ttdevasthanams.ap.gov.in/** వేదిక ద్వారా బుక్ చేసుకోవచ్చు. ఈ ఆన్‌లైన్ సేవల విధానం వల్ల భక్తులందరికీ సమానమైన, పారదర్శకమైన అవకాశం కలుగుతుంది. అందుచేత, భక్తులందరూ ఈ అవకాశాన్ని తప్పక వినియోగించుకోవచ్చని టీటీడీ అధికారులు

# ఏపీలో 'పుర' పోరుకు సన్నాహాలు

**మొదటిపేజీ తరువాయి** –డివిజన్లు, వార్డుల పునర్వ్యవస్థీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. పాత, కొత్త డివిజన్లు, వార్డులకు 4 వైపులా హద్దులు నిర్ణయించాక ప్రాథమికంగా నోటిఫికేషన్ ఇచ్చి ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తారు. ఆపై మార్పులు, చేర్పులతో కలెక్టర్ ద్వారా ప్రభుత్వ తుది ఆమోదానికి పంపనున్నారు. పునర్విభజనతో డివిజన్లు, వార్డుల సంఖ్య 3,942కి పెరగనుంది. కొత్తగా 772 అందుబాటులోకి రానున్నాయి. రాష్ట్రంలో 12 నగరపాలక సంస్థలు, 75 పురపాలక సంఘాలు, నగర పంచాయతీల్లో పాలకవర్గాల ఐదేళ్ల పదవీకాలం ఈ ఏడాది మార్చి 17తో ముగిసింది. మరో నగరపాలక సంస్థ, ఇంకో 12 పురపాలక, నగర పంచాయతీల్లో పాలకవర్గం పదవీకాలం నవంబరులో ముగియనుంది. పురపాలక ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం ఇప్పటికే సంకేతాలు ఇచ్చింది. ఆగస్టు, సెప్టెంబరులో ఎన్నికలు నిర్వహించాలన్న యోచనతో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే డివిజన్లు, వార్డుల పునర్విభజనకు నోటిఫికేషన్లు వేర్వేరుగా ఇటీవల జారీ చేసింది. ముందు నిర్ణయించిన ప్రకారం ఈ నెలాఖరుతో ప్రక్రియ పూర్తి చేయాలి. అధికారులు, సిబ్బంది జనగణన ఏర్పాట్లలో ఉన్నారన్న పురపాలక, నగరపాలక సంస్థల విజ్ఞప్తిపై వచ్చే నెలాఖరు వరకు గడువు పెంచారు. పునర్విభజనపై కొన్ని చోట్ల క్షేత్రస్థాయిలో రెండు రోజుల క్రితం పరిశీలన ప్రారంభమైంది. మిగిలిన చోట్ల రెండు, మూడు రోజుల్లో మొదలు కానుంది. 2011 జనాభా లెక్కల ప్రకారం ప్రస్తుత ఒక్కో డివిజన్, వార్డుని రెండుగా విభజించొచ్చని అంచనా. విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, నెల్లూరు, కర్నూలు, తిరుపతి, కడప నగరపాలక సంస్థల్లో డివిజన్లు కొత్తగా 20 వరకు పెరగనున్నాయి.

**వార్డులు, డివిజన్ల వారీగా ఓటర్ల జాబితాలు :** బీసీల గణన కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన డెడికేటెడ్ కమిషన్ వచ్చే నెలలో నివేదిక ఇవ్వనుంది. దీని ఆధారంగా వార్డులు, డివిజన్ స్థానాలకు ప్రభుత్వం రిజర్వేషన్లు ఖరారు చేయనుంది. మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించకూడదన్న సుప్రీం కోర్టు ఆదేశాల నేపథ్యంలో ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి. వార్డులు, డివిజన్ల వారీగా ఓటర్ల జాబితాల తుది ప్రచురణ, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు తదితర అంశాలు నెలాఖరులోగా కొలిక్కి రానున్నాయి. ఓటర్ల జాబితాల 2026 మార్చి 9న ప్రచురించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం పురపాలకశాఖను ఆదేశిస్తూ ఫిబ్రవరి 6న నోటిఫికేషన్ ఇచ్చింది. కొంత సమయం కావాలన్న ఆ శాఖ విజ్ఞప్తిని రాష్ట్ర ఎన్నికల సంఘం అనుమతించింది. ఓటర్ల జాబితాల ప్రచురణకు మరోసారి ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ఇవ్వాల్సి ఉంది.

**ఆ స్థానాల్లో ఎన్నికలు నిర్వహించకపోవచ్చు :** రాష్ట్రంలో 87 పురపాలక సంఘాలు, నగర పంచాయతీల్లో ప్రస్తుత వార్డుల సంఖ్య 2,445 కాగా పునర్విభజన తరువాత వార్డుల సంఖ్య 3020కి చేరనుంది. మొత్తం 575 వార్డులు పెరగనున్నాయి. 13 నగరపాలక సంస్థల్లో ప్రస్తుతం 172 డివిజన్లు ఉండగా పునర్విభజన తర్వాత వాటి సంఖ్య 922 కానుంది. రాష్ట్రంలో 23 పుర, నగరపాలక సంస్థలు, నగర పంచాయతీలకు సంబంధించి కోర్టు కేసులు పెండింగ్‌లో ఉన్నందున వాటికి ప్రస్తుతానికి ఎన్నికలు నిర్వహించకపోవచ్చని తెలుస్తోంది. చుట్టూ పంచాయతీలు, గ్రామాలను పుర, నగరపాలక సంస్థల్లో గత పుర ఎన్నికల ముందు విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తూ పలువురు కోర్టుల్లో కేసులు వేశారు. ఇవి పరిష్కారమయ్యాక వీటిలో ఎన్నికల నిర్వహణకు ప్రత్యేకంగా నోటిఫికేషన్ ఇచ్చే అవకాశం ఉంది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా ఎవర్ని నియమిస్తారన్న దానిపైనా ఆసక్తి నెలకుంది. త్వరలో ఉద్యోగ విరమణ చేయనున్న ఒక ఐఏఎస్ పేరు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. నెలాఖరులోగా కొత్త కమిషనర్‌ను నియమించే అవకాశాలున్నాయి.

# పార్లమెంటు కొత్త చరిత్ర లిఖించడానికి చేరువలో ఉంది

**మొదటిపేజీ తరువాయి** –**మహిళల శక్తికి అంకితమైన నిర్ణయం**

దేశ అభివృద్ధి ప్రయాణంలో కీలక దశలో ఉన్న ఈ సమయంలో మహిళలకు రాజకీయాల్లో సముచిత ప్రాతినిధ్యం కల్పించడం అత్యవసరమని మోదీ అన్నారు. దశాబ్దాలుగా కొనసాగుతున్న మహిళా రిజర్వేషన్ అంశంపై ఇప్పుడు స్పష్టమైన ముందడుగు పడబోతోందని పేర్కొన్నారు. "ఇది కేవలం ఒక బిల్లు కాదు. మహిళల శక్తికి అంకితమైన నిర్ణయం. దేశ భవిష్యత్తు సంకల్పాలను నెరవేర్చే దిశగా ఇది కీలకమైన అడుగు" అని తెలిపారు. మహిళా రిజర్వేషన్ అవసరం దాదాపు నాలుగు దశాబ్దాలుగా చర్చలో ఉందని, అన్ని రాజకీయ పార్టీలూ తమ తమ స్థాయిలో ఈ అంశాన్ని ముందుకు తీసుకువచ్చాయని మోదీ గుర్తు చేశారు. 2023లో పార్లమెంట్‌లో నారీ శక్తి వందన్ అధినియమాన్ని ఏకగ్రీవంగా ఆమోదించడాన్ని ఆయన ప్రస్తావించారు. ఆ సమయంలోనే 2029లోగా అమలు చేయాలని అన్ని పార్టీలు కోరిన విషయాన్ని కూడా ఆయన వెల్లడించారు.

**రాజకీయాలను పక్కనపెట్టి సహకరించాలని మోదీ పిలుపు**

ఈ నేపథ్యంలో 2029ను లక్ష్యంగా పెట్టుకుని మహిళా రిజర్వేషన్ అమలుకు చర్యలు తీసుకుంటున్నామని ప్రధాని తెలిపారు. ఏప్రిల్ 16 నుంచి పార్లమెంటులో ఈ అంశంపై సమగ్ర చర్చలు జరగనున్నాయని చెప్పారు. ఈ ప్రక్రియలో అన్ని రాజకీయ పార్టీలు రాజకీయాలను పక్కనపెట్టి సహకరించాలని పిలుపునిచ్చారు. "సమష్టి కృషితో పార్లమెంట్ గౌరవం మరింత పెరుగుతుంది. దేశంలోని ప్రతి మహిళ గర్వపడేలా ఈ నిర్ణయం ఉండాలి" అని అన్నారు. మహిళల ప్రాతినిధ్యం పెరగడం ద్వారా ప్రజాస్వామ్యం మరింత బలపడుతుందని మోదీ అభిప్రాయపడ్డారు. సామాజిక న్యాయం కేవలం నినాదంగా కాకుండా, పాలనలో సహజ భాగంగా మారాల్సిన సమయం వచ్చిందని చెప్పారు. ఈ బిల్లు ఆ దిశగా ఒక పెద్ద అడుగు అవుతుందని తెలిపారు. పంచాయతీరాజ్ వ్యవస్థలో మహిళల పాత్రను ఉదాహరణగా చూపిస్తూ, ప్రస్తుతం దేశవ్యాప్తంగా లక్షలాది మహిళలు స్థానిక సంస్థల్లో సమర్థవంతంగా పనిచేస్తున్నారని చెప్పారు. సుమారు 14 లక్షలకుపైగా మహిళలు స్థానిక సంస్థల్లో సేవలందిస్తున్నారని, కొన్ని రాష్ట్రాల్లో వారి ప్రాతినిధ్యం 50 శాతానికి చేరుకుందని వివరించారు. ఇది మహిళల నాయకత్వానికి నిదర్శనమని అన్నారు.

**మహిళలకు తోడుగా ఉండే విధంగా!**

దేశంలో రాష్ట్రపతి నుంచి ఆర్థిక మంత్రివరకు కీలక పదవుల్లో మహిళలు సేవలందించడం గర్వకారణమని మోదీ పేర్కొన్నారు. మహిళలు తమ ప్రత్యేకమైన రాజకీయ వారసత్వాన్ని నిర్మించుకుంటున్నారని, ఇది దేశ అభివృద్ధికి కీలకమని చెప్పారు. మహిళల సాధికారత కోసం కేంద్ర ప్రభుత్వం 2014 నుంచి అనేక పథకాలు అమలు చేస్తోందని ప్రధాని వివరించారు. పుట్టినప్పటి నుంచి జీవితాంతం వరకు మహిళలకు తోడుగా ఉండే విధంగా ప్రభుత్వ విధానాలు రూపొందించామని చెప్పారు. ఇక మహిళా రిజర్వేషన్ అమలుకు సంబంధించిన కీలక అంశాల్లో జనగణన, నియోజకవర్గాల పునర్విభజన (డెలిమిటేషన్) కూడా భాగమని సమాచారం. ప్రస్తుతం జనగణన ఆలస్యమవుతున్న నేపథ్యంలో 2011 జనగణన ఆధారంగా ఈ ప్రక్రియను కొనసాగించే అవకాశం ఉందని తెలుస్తోంది. డెలిమిటేషన్ అనంతరం లోక్‌సభ స్థానాలు పెరగవచ్చని అంచనా. ఏప్రిల్ 16 నుంచి ప్రారంభమయ్యే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ అమలుకు సంబంధించిన సవరణ బిల్లు, అలాగే డెలిమిటేషన్ బిల్లు ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఈ రెండు బిల్లులు రాజ్యాంగ సవరణలుగా ఆమోదం పొందాల్సి ఉంటుంది. మొత్తానికి, మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే ఈ నిర్ణయం దేశ రాజకీయాల్లో కీలక మార్పులకు దారి తీసే అవకాశముంది.

# కష్టకాలంలో భారత్ మాకు అండగా నిలిచింది: ఇరాన్

**మొదటిపేజీ తరువాయి** – అయతుల్లా అలీ ఖమేనీ మరణించి 40 రోజులు పూర్తయిన సందర్భంగా దిల్లీలో సంతాప కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన ఇరాన్ సుప్రీం లీడర్ అధికారిక ప్రతినిధి అబ్దుల్ మజిద్ హకీమ్ ఇలాహి కీలక కామెంట్స్ చేసారు. యుద్ధం సమయంలో భారత్ చూపిన సానుభూతికి కృతజ్ఞతలు తెలిపారు. న్యాయం వైపు నిలబడే విషయంలో భారతీయులు ఎప్పుడూ ముందుంటారని మజిద్ హకీమ్ ఇలాహి కొనియాడారు. అయతుల్లా అలీ ఖమేనీని ఇలాహి 'అమరవీరుడు'గా అభివర్ణించారు. ఖమేనీ తన జీవితాన్ని అణగారిన వర్గాల కోసం అంకితం చేశారన్నారు.

"భారత్ మాకు మద్దతుగా నిలిచింది. ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. అయతుల్లా మరణానికి నేటితో 40 రోజులు పూర్తయిన సందర్భంగా జరిగిన ఈ సభలో ప్రభుత్వ అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వారందరికీ మేము కృతజ్ఞులు"

**– అబ్దుల్ మజిద్ హకీమ్**

హోర్ముజ్ జలసంధిపై కూడా అబ్దుల్ మజిద్ హకీమ్ ఇలాహి మాట్లాడారు. ఈ జలసంధి ఏ ఒక్క దేశానికో పరిమితం కాదని ఆయన స్పష్టం చేశారు. ఇది ప్రపంచ దేశాలన్నింటికీ చెందుతుందన్నారు. అలాగే, హోర్ముజ్ జలసంధిని దగ్బంధించాలన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరికలను ఆయన తోసిపుచ్చారు.

ఇరాన్‌కు టోల్ చెల్లించే ఓడలపై కఠిన చర్యలు తీసుకుంటామన్న డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలపై కూడా ఇలాహి మాట్లాడారు. తాము ఈ జలసంధిని మూసివేయాలని అనుకోవడం లేదన్నారు. ఎవరికీ నష్టం కలిగించాలని తమకు లేదన్నారు. ఈ సమస్యలన్నింటికీ అమెరికానే కారణమని చెప్పారు. త్వరలోనే ఈ సమస్య పరిష్కారమై, పరిస్థితులు సాధారణ స్థితికి వస్తాయని చెప్పారు. ఫిబ్రవరి 28న అమెరికా-ఇజ్రాయెల్ దళాలు జరిపిన దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మరణించారు. దశాబ్దాలుగా ఇరాన్ రాజకీయాలను శాసిస్తున్న నేతను కోల్పోవడం ఆ దేశానికి తీరని లోటుగా మారింది. ఆయన మరణం తర్వాత పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం నెలకొంది.

**ఇరాన్?తో వ్యూహాత్మక సంబంధాలు**

అమెరికా- ఇరాన్ యుద్ధం వేళ ప్రపంచ దేశాలు రెండు పక్షాలుగా చీలిపోగా, భారత్ మాత్రం సంయమనంతో ముందుకెళ్లింది. ఇరాన్?తో భారత్?కు వ్యూహాత్మక భాగస్వామ్యం ఉంది. ఇరాన్‌లోని చాబహార్ ఓడరేవు వంటి ప్రాజెక్టులు భారత్‌కు అత్యంత కీలకం. అలాగే, ఇరాన్- భారత్ మధ్య బలమైన సాంస్కృతిక సంబంధాలు ఉన్నాయి. మధ్య ఆసియాతో భవిష్యత్ అవసరాల దృష్ట్యా ఇరాన్?తో మంచి సంబంధాలను కలిగి ఉండటం భారత్?కు చాలా ముఖ్యం. అందుకే ఇరాన్- అమెరికా యుద్ధంలో భారత్ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్న తెలుస్తోంది. ఇదిలా ఉండగా, పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో జరిగిన చర్చలు విఫలం కావడంతో ఇరాన్- అమెరికా మధ్య మళ్లీ యుద్ధ వాతావరణం నెలకొంది. హర్మూజ్ జలసంధిని దిగ్బంధనం చేస్తామని ట్రంప్ ప్రకటించడంలో ఉద్రిక్తతలు ఒక్కసారిగా పెరిగాయి. అంతర్జాతీయ జలాల్లో ప్రయాణించే నౌకలు ఇరాన్‌కు ఎలాంటి రవాణా సుంకాలు చెల్లించకూడదని, ఒకవేళ చెల్లిస్తే ఆ నౌకలను అమెరికా సైన్యం దారిమళ్లించి అదుపులోకి తీసుకుంటుందని ట్రంప్ తన సోషల్ మీడియా సోషల్ ట్రూత్ వేదికగా హెచ్చరించారు. జలసంధిని తెరుస్తామని గతంలో ఇచ్చిన హామీలను ఇరాన్ ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించిందని, దీనివల్ల ప్రపంచవ్యాప్తంగా చమురు సరఫరా దెబ్బతిని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ట్రంప్ చెప్పారు. సముద్రంలో మైన్లు ఏర్పాటు చేశామన్న ఇరాన్ హెచ్చరికలను ట్రంప్ తోసిపుచ్చారు. ఇప్పటికే ఇరాన్ నౌకాదళ సామర్థ్యం కుప్పకూలిందని ఎద్దేవా చేశారు.

# చార్‌ధామ్ లో పెరిగిన పూజా రుసుములు

**మొదటిపేజీ తరువాయి** – మెగా స్పెషల్ పూజ కోసం ఒక ప్రత్యేక విధానాన్ని రూపొందిస్తున్నట్లు వెల్లడించింది.

**మరికొద్ది రోజుల్లో చార్‌ధామ్ యాత్ర ప్రారంభం**

కాగా, చార్‌ధామ్ యాత్ర ఏప్రిల్ 19న ప్రారంభం కానుంది. ఆ రోజున అక్షయ తృతీయన పురస్కరించుకుని యమునోత్రి, గంగోత్రి ఆలయాలను తెరుస్తారు. ఆ తర్వాత ఏప్రిల్ 22న కేదార్‌నాథ్ ఆలయాన్ని ఓపెన్ చేస్తారు. ఏప్రిల్ 23న ఉదయం 6.15 గంటలకు సంప్రదాయ ఆచారాల నడుమ బద్రీనాథ్ ఆలయ ద్వారాలను అధికారికంగా తెరుస్తారు. ఈ నేపథ్యంలో బద్రీనాథ్, కేదార్‌నాథ్ ఆలయాల నిర్వహణను పర్యవేక్షించే బీకేటీసీ చార్‌ధామ్ యాత్ర సన్నాహాలను చేస్తోంది. కేదార్‌నాథ్, బద్రీనాథ్ ఆలయాలను సందర్శించే భక్తులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా దర్శనం చేసుకునేలా ఈ ఏడాది అనేక చర్యలు చేపట్టింది. అంతేకాకుండా, వివిధ పూజా కార్యక్రమాలకు వసూలు చేసే రుసుములలో కూడా మార్పులు చేసింది. ఆలయ కమిటీకి ప్రధాన ఆదాయ వనరు దాతల నుంచి వచ్చే విరాళాలేనని బీకేటీసీ ఛైర్మన్ హేమంత్ ద్వివేది తెలిపారు. పూజల ద్వారా వచ్చే నిధులను ఆలయ నిర్వహణ ఖర్చులకు వినియోగిస్తున్నామని పేర్కొన్నారు. బీకేటీసీ నిర్వహణలో ఉన్న అన్ని ఆలయాల్లోనూ పూజా కార్యక్రమాల రుసుములను 5- 10 శాతం మేర పెంచుతున్నామని ప్రకటించారు. "ఈ ఏడాది ఆలయ కమిటీ అన్ని పూజలను కలిపి మెగా స్పెషల్ పూజ అనే ప్రత్యేక ప్యాకేజీని రూపొందిస్తోంది. వివిధ పూజలు చేయాలనుకునే భక్తులకు అన్నింటినీ ఒకే సమీకృత ప్యాకేజీలో పొందేలా చూడటమే ఈ చొరవ లక్ష్యం. ఈ పూజ రుసుము రూ. 11 లక్షలుగా నిర్ణయించాం. భగవంతునిపై ఉన్న ప్రగాఢ విశ్వాసంతో దేశవ్యాప్తంగా ఉన్న అనేక ప్రముఖ పారిశ్రామికవేత్తలు, దాతలు ఈ పుణ్యక్షేత్రాన్ని సందర్శిస్తున్నారు. వారు అనేక పూజలు చేయాలనుకున్నప్పటికీ గతంలో ప్రతి పూజను విడివిడిగా బుక్ చేసుకోవాల్సి వచ్చేది. ఈ ప్రక్రియ యాత్రికులకు తరచుగా ఒక పెద్ద సవాల్‌గా మారుతోంది. అందుకే భక్తులు కోరుకున్న అన్ని పూజలను ఒకే ఏకీకృత మాడ్యూల్ ద్వారా పొందేందుకు వీలుగా ఆలయ కమిటీ ఈ నిర్ణయం తీసుకుంది." అని హేమంత్ పేర్కొన్నారు.

**రాత్రివేళ ప్రత్యేక పూజా కార్యక్రమం : బీకేటీసీ ఛైర్మన్**

"భక్తుల రద్దీ తక్కువగా ఉండే రాత్రి సమయంలో ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నాం. దేశవ్యాప్తంగా ఉన్న ప్రధాన పుణ్యక్షేత్రాలు, పవిత్ర పుణ్యక్షేత్రాల్లో ఇటువంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతున్నాయి. తిరుపతిలోని వెంకటేశ్వరుడి ఆలయంలో, వైష్ణో దేవి గుడిలో ఇలాంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు క్రమం తప్పకుండా నిర్వహిస్తారు. తత్ఫలితంగా, భక్తుల కోసం అదనపు ప్రత్యామ్నాయంగా ఇప్పుడు కేదార్‌నాథ్‌లో కూడా ఇలాంటి నమూనాను ప్రవేశపెట్టాం." అని బీకేటీవీ ఛైర్మన్ హేమంత్ ద్వివేది స్పష్టం చేశారు.

**ట్రావెల్ ఏజెన్సీలు ఆందోళన**

మరోవైపు, చార్‌ధామ్ యాత్రకు ముందు యాత్రా మార్గంలో ఎదురయ్యే కొన్ని సమస్యలపై ట్రావెల్ ఏజెన్సీలు ఆందోళన చెందుతున్నాయి. పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా ఈ ఏడాది యాత్రలో ఉత్సాహం కొరవడినట్లు స్పష్టంగా కనిపిస్తోందని ఉత్తరాఖండ్ టూర్ ఆపరేటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అజయ్ దబ్రాల్ పేర్కొన్నారు. పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులు అందుకు ఒక కారణం కావొచ్చని తెలిపారు. ముఖ్యంగా వంటగ్యాస్ కొరత కారణంగా గ్రూపుగా వచ్చే యాత్రికుల్లో ఉత్సాహం తగ్గినట్లు గమనించామని స్పష్టం చేశారు. "యాత్రా మార్గంలో ట్రాఫిక్‌ను నియంత్రించడానికి, కార్యకలాపాలు సజావుగా సాగేలా చూడటానికి రవాణా శాఖ ట్రిప్ కార్డులు, గ్రీన్ కార్డులు కలిగిన ఒక పటిష్టమైన వ్యవస్థను అమలు చేసింది. గ్రీన్ కార్డ్ వాహనం ఫిట్‌నెస్ సర్టిఫికేషన్‌కు సంబంధించినది కాగా, ట్రిప్ కార్డ్ వాహనంలో ప్రయాణించే ప్యాసింజర్లకు సంబంధించినది. అంతేకాకుండా ప్రయాణికుల రిజిస్ట్రేషన్ వివరాలు గ్రీన్ కార్డ్ వ్యవస్థకు అనుసంధానమయ్యాయి. అయితే ఈ వ్యవస్థకు సంబంధించి క్షేత్రస్థాయిలో కొన్ని ఆచరణాత్మక ఇబ్బందులు ఉన్నాయి." అని అజయ్ దబ్రాల్ వెల్లడించారు.

## అనంతపురం సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమానికి వాటర్ బెడ్స్ వితరణ:డా విజయ సాయికుమార్



**అనంతపురం (ఎబి నెట్వర్క్ ) ఏప్రిల్ 13 (అఖండ భూమి న్యూస్):** గోట్కూరులోని ఆనంద నిలయం(బెరాకా) వృద్ధాశ్రమానికి సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఐదు వాటర్ బెడ్స్అందజేశారులిఇటీవల వృద్ధాశ్రమానికి సాయి ట్రస్ట్ అధ్యక్షుడు దాదాపు 5 మంది వృద్ధులు ఈ వేసవి తీవ్రత భరించలేక బెడ్ సోర్స్ తో ఇబ్బంది పడుతున్నారని గమనించి వారికి దాతల సహాయం తో వాటర్ బెడ్ ను అందజేశారు. ప్రస్తుతం వేసవి ఎండ తీవ్రతలు ఎంతమంది వృద్ధులు రకరకాల రోగాల బారిన పడుతున్నారు వారిని ఆదుకోవాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరికి ఉందని, పిల్లల ప్రేమను పొందనీ వారికి ప్రేమను అందించాల్సిన అవసరం ఉందని డా విజయ సాయికుమార్ తెలిపారు. అమెరికాలో స్థిరపడ్డ ఎన్నారై సుభాష్ దీక్షిత్ తన తల్లి కీర్తిశేషులు పద్మావతి జ్ఞాపకార్థం ఈ వాటర్ బెడ్స్ కు ఆర్థిక సహాయం అందించారులి ఈ కార్యక్రమంలో దాత తండ్రి నాగరాజు, కుమార్తె షర్మిల అల్లుడు సాకేత్ కుమార్ హరీష్ కుమార్, సాయి ట్రస్ట్ రాఘవేంద్ర నరేష్ తెలుగుదేశం నాయకులు మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## నేడు నూతన పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవం

హోం మంత్రి వంగలపూడి అనిత

రాష్ట్ర శాసనసభాపతి అయ్యన్న చేతులమీదుగా



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం ఏప్రిల్ 13 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండల కేంద్రంలో గల నూతన పోలీస్ స్టేషన్ మంగళవారం ప్రారంభోత్సవం జరుగును ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మన ప్రియతమ నాయకులు గౌరవ ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు రాష్ట్ర హోంశాఖ మాత్యులు వంగలపూడి అనిత అనకాపల్లి జిల్లా పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా డిఐజి గోపీనాథ్ విచ్చేయుచున్నందున నాతవరం మండలంలో గల కూటమి నాయకులు టిడిపి బిజెపి జనసేన నాయకులు, కార్యకర్తలు అభిమానులు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని నాతవరం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ కోరారు

## భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపామన్న నంద్యాల ఎం.పీ డాక్టర్,బైరెడ్డి.శబరి...!!



**నందికొట్కూరు ఏప్రిల్ 13 (అఖండ భూమి న్యూస్):** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో న్యూ ఢిల్లీలో సోమవారం రాష్ట్ర విద్య,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్,ఉమ్మడి రాష్ట్ర పార్లమెంట్ సభ్యులు భేటీ అయ్యామని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు,లోక్ సభ టీ.డీ.పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి.శబరి అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి బిల్లుకు ఆమోదం తెలిపినందుకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు కృతజ్ఞతలు తెలిపామన్నారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి చారిత్రక,సాంస్కృతిక నేపథ్యాన్ని రాష్ట్రపతికి రాష్ట్ర మంత్రి నారా.లోకేష్ వివరించారు.మంత్రి నారా.లోకేష్ వెంట నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరితో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కూటమి ఎం.పీలు ఉన్నారు.

## ఆలమూరు బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా షరీఫ్



**ఆలమూరు,ఏప్రియల్ 13(అఖండ భూమి న్యూస్):**ఆలమూరు బార్ అసోసియేషన్ ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా జరిగాయి. బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ అధ్యక్షునిగా సీనియర్ న్యాయవాది ఎస్.కె షరీఫ్ ఎన్నికయ్యారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా చల్లా సతీష్, జాయింట్ సెక్రటరీగా గానుగుల శేషారావు, ఉపాధ్యక్షుడిగా కే ధనరాజు, కోశాధికారిగా బి విద్యా ప్రసన్న లు తమ ప్రత్యర్థులపై భారీ మెజార్టీతో విజయం సాధించారు. అదేవిధంగా మహిళ ప్రతినిధిగా పి రమ్యశ్రీ దుర్గ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన పాలకవర్గ ఎన్నికలలో విజయం సాధించిన వారిని పలువురు న్యాయవాదులు నాయకులు అభినందించారు.

## సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ ను ప్రజలు సద్వినియోగం పర్చకొండి

ఎంపీడీవో ప్రసాద్,తహసీల్దార్ మురళీబాబు.



**కొయ్యూరు, అల్లూరి జిల్లా ఏప్రిల్ 13 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రంలో ప్రతి సోమవారం ఇక నుంచి నిర్వహించే గ్రీవెన్స్ కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగపర్చుకోవాలని ఎంపీడీవో జీవిడి ప్రసాద్,తహసీల్దార్ మురళీబాబు లు అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం మండల ఇంజినీరింగ్, వ్యవసాయ, పంచాయితీ, విద్యా, వైద్య తదితరు శాఖల అధికారులతో మండల స్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న, ప్రజల నుంచి వస్తున్న వినతులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో ప్రసాద్ మాట్లాడుతూ అల్లూరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇకనుంచి విధిగా ప్రతి సోమవారం ఉదయం 10.గంటల నుండి స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అన్ని మండల స్థాయి అధికారులతో పిజిఆర్ఎస్ నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు.ఈ ప్రత్యక ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ కార్యక్రమానికి అన్ని గ్రామాల ప్రజలు తమ సమస్యలను స్వయంగా లేక లిఖిత పూర్వకంగా అందజేసి ఈ గ్రీవెన్స్ లో స్వీకరించే అధికార్లు కు అందజేయాలని ఎంపీడీవో ప్రసాద్,తహసీల్దార్ మురళీబాబు లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఇంజినీరింగ్ అధికార్లు, సి హెచ్ రామకృష్ణ, సాయి కృష్ణ, ఏటిడబ్ల్యూ ఓ క్రాంతి కుమార్, పి ఆర్ జెఈఈ, జీసిసి మేనేజర్ విజయకుమార్, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు, ఏంఈఓ సింహాచలం, ఐసిడిఎస్ పి ఓ దేవమణి, వెలుగు అధికారి సాధన, ఏఓ, పిఏసిఎస్ కార్యదర్శి, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ,ఐఐటీ అవార్డుల ప్రధానోత్సవం







**యర్రగొండపాలెం,ఆర్ సి ఇంచార్జ్ ) ఏప్రిల్ 13 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలోని నలంద హైస్కూల్ విద్యార్థులకు 2025-26 అకాడమిక్ సంవత్సరానికి గాను విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి పి.ఆంజనేయులు అధ్యక్షతన డైరెక్టర్ మేకల రామ కృష్ణారెడ్డి,కరస్పాండెంట్ మేకల పద్మజ ఓబుళరెడ్డి,అడ్మినిస్టేటివ్ ఆఫీసర్ పెమ్మ సాయి చంద్రహాస రెడ్డి మరియు ఉపాధ్యాయులు విద్యార్థులకు తల్లిదండ్రుల చేతుల మీదుగా ఐఐటీ స్టేట్ ర్యాంక్ ప్రతిభ అవార్డులు ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు.అనంతరం ఉపాధ్యాయులకు ఉపాధ్యాయేతర సిబ్బందికి ఉత్తమ ప్రతిభా అవార్డులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా మండల విద్యాశాఖ అధికారి పి.ఆంజనేయులు,డైరెక్టర్ మేకల రామ కృష్ణారెడ్డి గారు,కరస్పాండెంట్ మేకల పద్మజ ఓబుళరెడ్డి,అడ్మినిస్టేటివ్ ఆఫీసర్ పెమ్ము సాయి చంద్రహాస రెడ్డి మరియు ఉపాధ్యాయులు,విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గత పాలకులు స్థానిక ఎన్నికల్లో విజయం కోసం అరాచకాన్ని నమ్ముకున్నారు : ప్రత్తిపాటి

వైసీపీ విధ్వంసాన్ని ఎదిరించి గెలిచిన టీడీపీ సర్పంచులు ప్రజల హృదయాల్లో నిలిచారు.

రాబోయే స్థానిక ఎన్నికల్లో టీడీపీ విజయం నల్లేరుపై నడక కావాలి.


బహు నాయకత్వంతో ప్రజలకు నష్టం..అభివృద్ధి కష్టం.

రెండేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమంతో గర్వంగా ఓట్లు అడగొచ్చు.

టీడీపీ సర్పంచులు, వార్డు మెంబర్ల సన్మాన కార్యక్రమంలో మాజీమంత్రి







**చిలకలూరిపేట ఏప్రిల్ 13 (అఖండ భూమి న్యూస్ ):** గత పాలకుల దౌర్జన్యాలు, అప్పటి విధ్వంసకర పరిస్థితులు, అరాచకాల్ని అధిగమించి రాష్ట్రంలో మరెక్కడా లేని విధంగా జిల్లాలో మన నియోజకవర్గంలోనే ఎక్కువ పంచాయతీలు గెలిచామని, అలా గెలుపొందిన టీడీపీ సర్పంచులు, వార్డుమెంబర్లు ప్రజల హృదయాల్లో నిలిచారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.నాదెండ్ల మండలంలో గతస్థానిక ఎన్నికల్లో టీడీపీ తరుపున గెలుపొంది, పదవీకాలం పూర్తిచేసుకున్న పార్టీ సర్పంచులు, వార్డు మెంబర్ల సన్మాన కార్యక్రమానికి ప్రత్తిపాటి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా పదవీకాలం పూర్తిచేసుకున్న టీడీపీ సర్పంచులు, వార్డు సభ్యుల్ని సన్మానించిన ప్రత్తిపాటి, వారికి ప్రత్యేక అభినందనలు తెలిపిన అనంతరం మాట్లాడారు.

### వైసీపీ సొంతపార్టీ సర్పంచులను ప్రజల్లో డమ్మీలను చేసింది

వైసీపీ ప్రభుత్వంలో జరిగిన స్థానిక ఎన్నికల్లో టీడీపీ ఒక్కటి కూడా గెలవకూడదనే దురుద్దేశంతో, అప్పటి పాలకులు గెలుపుకోసం అరాచకం, అధికార దుర్వినియోగాన్నే నమ్ముకున్నారని, అయినప్పటికీ టీడీపీ శ్రేణులు వీరోచితంగా పోరాడి, మంచి విజయం సాధించారని ప్రత్తిపాటి చెప్పారు. పార్టీపై ద్వేషంతో టీడీపీ సర్పంచులకు నిధులివ్వని వైసీపీ ప్రభుత్వం.. చివరకు తమ పార్టీ సర్పంచులను కూడా ప్రజల్లో డమ్మీలను చేసిందని, గ్రామనాయకత్వాన్ని పూర్తిగా బలహీనపరిచిందన్నారు. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి అంతా టీడీపీ ప్రభుత్వంలో జరిగిందేనని, ఏ ఎన్నిక వచ్చినా, మనం గర్వంగా ప్రజల్ని ఓటు అడగవచ్చన్నారు. జూన్ తర్వాత జరిగే స్థానిక ఎన్నికల్లో కూటమిపార్టీల విజయం నల్లేరుపై నడక కావాలని, మనపార్టీ అభ్యర్థులు రెండేళ్లలో మనం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని గర్వంగా ప్రజలకు చెప్పుకొని, ఓట్లు అడగాలన్నారు. నాదెండ్ల మండలంలో ప్రతి గ్రామ ఎన్నిక ఎప్పుడూ ఉత్కంఠగానే ఉంటుందని, కాబట్టి గ్రామనాయకత్వం పక్కా ప్రణాళికతో వ్యవహరించాలని ప్రత్తిపాటి సూచించారు. జగన్ ప్రభుత్వంలో టీడీపీ గెలుపుకోసం పనిచేసిన ప్రతి ఒక్కరినీ ప్రజలు చిరకాలం గుర్తుంచుకుంటారన్నారు.

### వైసీపీ అంటేనే దోపిడీ, అవినీతి

జగన్ అనుచరులు, వైసీపీ నాయకులంటనే అవినీతి, దోపిడీలకు మారుపేరని, వారు ఐదేళ్ల అధికారంలో ఉండి అందినకాడికి దోచేసి, ప్రజలకు ముఖం చాటేశారని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. జగన్ వంటి క్రిమినల్ నుంచి రాష్ట్రాన్ని, ప్రజల్ని కాపాడేందుకు అనుభవజ్ఞుడైన చంద్రబాబు పోరాడాల్సి రావడం నిజంగా బాధాకరమన్నారు. చంద్రబాబు ఆలోచనలు.. అనుభవం.. పరిపాలన తీరులో జగన్ ఎందుకూ సరిపోడన్నారు. పరిపాలనపై, అభివృద్ధిపై అవగాహనలేని వారిపై నియోజకవర్గంలో తాను పోరాడాల్సి రావడం నిజంగా సిగ్గుచేటన్నారు. 2019లో టీడీపీ విజయం సాధించి ఉంటే.. రాష్ట్రం ఇప్పటికే ఊహించని విధంగా అభివృద్ధి చెందేదన్నారు. రాజకీయాల్ని అవినీతి, విధ్వంసం, విషప్రచారంతో నింపిన జగన్.. వైసీపీని శాశ్వతంగా రాష్ట్రం నుంచి బహిష్కరించాల్సిన బాధ్యత ప్రజలదేనని ప్రత్తిపాటి సూచించారు.

### బహుముఖ నాయకత్వంతో అందరికీ నష్టం..

ప్రభుత్వం త్వరలో స్థానిక ఎన్నికలు నిర్వహించే అవకాశముందన్న ప్రత్తిపాటి... అప్పటి లోగా గ్రామాల్లోని అన్ని సమస్యలు పరిష్కరించాలని, ఉన్న ఆర్థిక వనరుల్ని సద్వినియోగం చేసుకునేలా గ్రామ నాయకత్వం, అధికారయంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని ప్రత్తిపాటి సూచించారు. బహుముఖ నాయకత్వంతో అనేక సమస్యలు వస్తున్నాయని, గ్రామాలు అభివృద్ధి చెందాలంటే, నాయకులంతా ఒకేమాటపై నిలబడాలన్నారు. అలా ఎవరికి వారుగా వ్యవహరిస్తే, వారితో పాటు ప్రజలూ నష్టపోతారని, అభివృద్ధి కూడ కష్టమవుతుందని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు. గ్రామస్థాయి నుంచి దేశస్థాయి వరకు ఒకే సారి ఎన్నికలు జరగాలని, అలానే సుదీర్ఘకాలం ఒకేపార్టీ అధికారంలో ఉండాలని, అప్పుడే ప్రజలకు మంచిపాలన, గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు తిరుగులేని అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించిన విధంగా కూటమిప్రభుత్వం 15 ఏళ్లు రాష్ట్రంలో అధికారంలో ఉండేలా ప్రజలంతా ఐక్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు మార్కెట్, యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మధన్, వలేటి హిమవంతరావు, కామినేని సాయిబాబు, సొసైటీ చైర్మన్ నల్లమోతు హరిబాబు, నిటిసంఘల చైర్మన్ రామరావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, రైతు అధ్యక్షులు అంబటి సోంబాబు, మండల మహిళా అధికారులు జ్యోతి, సర్పంచ్లు నాగలక్ష్మి, శోభారాణి, గట్టినేని సుమంత్, ఆంజనేయులు, కోటేశ్వరమ్మ, లుర్దు రెడ్డి, వార్డు మెంబర్లు, గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నీటి భద్రత పైనే భవిష్యత్ ఆధారపడి ఉంది : ప్రత్తిపాటి

నీటి వనరుల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి.

నీటిభద్రత-సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమంలో నాయకులకు ప్రత్తిపాటి దిశానిర్దేశం.





**చిలకలూరిపేట 13 (అఖండ భూమి న్యూస్):** నీటి భద్రత పైనే, మన భవిష్యత్, ఆధారపడి ఉందనే వాస్తవాన్ని గ్రహించి, ప్రతి ఒక్కరూ నీటివనరుల సంరక్షణపై ప్రత్యేకశ్రద్ధ పెట్టాలని, ప్రభుత్వ యంత్రాంగం సూచనల్ని ప్రజలు ఆచరణలో పెడితేనే అద్భుతాలు సాధ్యమవుతాయని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. నాదెండ్ల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం జరిగిన 'నీటిభద్రత-సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

### వాగుల ఆధునికీకరణతో నీటి సమస్య తీరినట్టే....

నియోజకవర్గంలోని 31 డ్రాపుల్ని ఆధునికీకరించి, వాటికి షట్టర్లు నిర్మించబోతున్నామని, దీంతో చివరి ఆయకట్టు భూములకు కూడా సాగునీరు అందుతుందన్నారు. నియోజకవర్గ రైతాంగానికి ప్రధాన సాగునీటి వనరులైన వాగుల్ని బాగుచేయడం కోసం ప్రభుత్వాన్ని సంప్రదించామని, వాటిలో పూడిక తీయించి, కంపచెట్లు తొలగించే ప్రతిపాదనల్ని ప్రభుత్వం ముందు ఉంచినట్టు ప్రత్తిపాటి చెప్పారు. ఆ పనులకు నిధులు మంజూరైతే, నియోజకవర్గంలో ఇకపై నీటి సమస్య ఉండబోదన్నారు. అధికారులు, గ్రామ నాయకులు ప్రభుత్వం సూచించిన నీటి భద్రతా చర్యలకు మాత్రమే పరిమితం కాకుండా, గ్రామాల్లోని ప్రధాన సమస్యలను గుర్తించి, వాటిని ప్రాధాన్యతాక్రమంలో పరిష్కరించడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ప్రత్తిపాటి ఆదేశించారు. నాయకులంతా తలా ఒకదారి అయితే.. అంతిమంగా వారిచర్యలతో అటు పార్టీకి, ప్రభుత్వానికి కూడా చెడ్డపేరు వస్తుందని, అటువంటి చర్యల్నితాను ఉపేక్షించబోనని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. పంచాయతీ నిధులతో పాటు, 15వ ఆర్థిక సంఘం, ఉపాధి పథకం నిధులు, పన్నుల ఆదాయాన్ని గ్రామాల ప్రగతి కోసమే వెచ్చించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, సొసైటీ చైర్మన్ నల్లమోతు హరిబాబు, రైతు అధ్యక్షులు అంబటి సోంబాబు, నీటి సంఘాల అధ్యక్షులు రామారావు, ఎంపీడీవో, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొనుగోలు చేయాలి...!! అఖిల భారత కిసాన్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి డి.హరినాథ్ డిమాండ్...!!

రాష్ట్ర ప్రభుత్వం మొక్కజొన్న మద్దతు క్వింటాల్ ధర రూ 2400/-కొనుగోలు చేయాలి...!!

విల విల లాడుతున్న మొక్కజొన్న రైతాంగం....!!

మొక్కజొన్న సాగుకు ఎకరం రూ 70,000/-వేల పెట్టుబడి...!!

దళారుల చేతిలో మోసపోతున్న మొక్కజొన్న రైతాంగం...!!

మొక్కజొన్న రైతాంగం నష్టపోతున్న నిమ్మకు నీరెక్కినట్లు వ్యవహరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం...!!

మొక్కజొన్న మద్దతు ద్వారా ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేయాలి...!!

లేని పక్షంలో ఉద్యమాన్ని మరింత తీవ్రత చేస్తాం...!!

సి.పి.ఐ (ఎం.ఎల్)లిబరేషన్ పార్టీ హెచ్చరిక...!!



**నందికొట్కూరు ఏప్రిల్ 13 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం మొక్కజొన్న కేంద్రాలు ఏర్పాటు చేసి మొక్కజొన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలి అని అఖిల భారత మహాసభ రాష్ట్ర కార్యదర్శి డి.హరినాథ్ డిమాండ్ చేశారు.ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఏ.కొండూరు మండలం రేపూడి పడమర మాధవరం గ్రామాల్లో సి.పి.ఐ (ఎం.ఎల్)లిబరేషన్ పార్టీ అఖిల భారత కిసాన్ మహాసభ బృందం ఆధ్వర్యంలో మొక్కజొన్న రైతుల సమస్యలు తెలుసుకోవడానికి అఖిల భారత కిసాన్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి డి.హరినాథ్,భరోత్,పిక్లా నాయక్,భూక్యా హరి చంద్,పి.గోవిందు నాయకత్వంలో పర్యటించడం జరిగింది.ఎకరానికి 70 వేల రూపాయలు పైగా పెట్టుబడులు పెట్టి క్వింటాల్ ధర రూ1600/-నుండి రూ1700/-వరకు మాత్రమే దళారులు కొనే దుస్థితిలో రైతాంగం విల విల లాడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం క్వింటాల్ ధర రూ2,400/-ప్రకటించినప్పటికీ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో వైఫల్యం చెందింది.దీన్ని ఆసరాగా తీసుకుని దళారీలు అమాయకులను దోచుకోవటానికి సిండికేట్ గా ఏర్పడి క్వింటాల్ ధర రూ1,300/-నుండి రూ1,400/-వరకు మాత్రమే మొక్కజొన్న కొంటామని మోసం చేస్తున్నారు.తడి శాతం లేనప్పటికీ తడి శాతం ఉందని మరో మోసానికి ధర తగ్గించడానికి శ్రీకారం చుట్టారు.స్థానిక ఎమ్మెల్యే అధికార ప్రతినిధులు ఎన్నికల అప్పుడు పర్యటించటం మినహా నియోజకవర్గంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టడం లేదని డి.హరినాథ్ విమర్శించారు.ప్రభుత్వం వారు తక్షణం ఏ.కొండూరు మండల కేంద్రంలో కొనుగోలు కేంద్రం ప్రారంభించక పోతే రైతాంగంతో నిరసన ఆందోళన చేపడుతామని అఖిల భారత కిసాన్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి డి.హరినాథ్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సి.పి.ఐ(ఎం.ఎల్) లిబరేషన్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## ఏప్రిల్ వచ్చినా అడ్రస్ లేని 'చలివేంద్రాలు'..!

**చిలకలూరిపేట 13 (అఖండ భూమి న్యూస్) :** భానుడి భగభగలతో జనం అల్లాడిపోతున్నారు. ఏప్రిల్ రెండో వారం గడుస్తున్నా పట్టణంలో దాహార్తిని తీర్చే చలివేంద్రాలు ఎక్కడా కనిపించకపోవడం గమనార్హం.సాధారణంగా మార్చి చివరి వారం లేదా ఏప్రిల్ మొదటి వారంలోనే మున్సిపల్ యంత్రాంగం, స్వచ్ఛంద సంస్థలు, వివిధ కార్మిక సంఘాల (ఆటో, కార్పెంటర్, ఎలక్ట్రీషియన్) ఆధ్వర్యంలో చలివేంద్రాలు ప్రారంభమయ్యేవి.ఎండ తీవ్రత పెరుగుతున్నా, జనసంచారం ఎక్కువగా ఉండే కూడళ్లలో కనీసం మంచినీటి సౌకర్యం లేకపోవడంతో సామాన్యులు, బాటసారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మంచినీటి చలివేంద్రాలు ఏర్పాటు పై మున్సిపల్ యంత్రాంగం చొరవ చూపకపోవడంపై పుర ప్రజలు పెదవి విరుస్తున్నారు. జన సామర్థ్యం ఎక్కువగా ఉండే ప్రధాన కూడళ్లతో పాటు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద తక్షణమే చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని, వీటిని వేసవి కాలం ముగిసే వరకు కొనసాగించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# నిరుపేదలకు ప్రభుత్వమే ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి, ఇవ్వాలి

సిపిఎం డిమాండ్...





**మోత్కూర్ ఏప్రిల్ 13. (అఖండభూమి న్యూస్):** ఆర్థిక స్తోమత లేని నిరుపేదలకు ప్రభుత్వమే ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకట నర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా మొత్కూర్ మండలంలోని పాలడుగు గ్రామంలో సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు మంజూరైన కట్టుకునే ఆర్థిక స్తోమత లేక, ఇబ్బందులు పడుతున్న పేదల ఇండ్లను ప్రభుత్వమే నిర్మించి, ఇచ్చేందుకు ప్రత్యేక కార్యచరణ రూపొందించి, నిరుపేదల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని కోరారు. నిరుపేదల సొంతింటి కల ఇందిరమ్మ ఇండ్లతో నిజం చేస్తున్నామని పదేపదే ప్రకటిస్తున్న ప్రభుత్వం, చర్లలో మాత్రం మీరు కారుస్తుందని ఆరోపించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఉన్న నిబంధనలతో నిరుపేదలు ఇండ్లు నిర్మించుకోలేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ నిన్న నిర్మాణంలో ప్రభుత్వం విధించిన నిబంధనలతో గ్రామాలలోని గ్రామ కమిటీలు కూడా అధికంగా బలంగా ఉండి, ఇల్లు నిర్మించుకోగలిగిన వారికే ఇందిరమ్మ ఎంపిక చేసే పరిస్థితి ఉందని అన్నారు. ఇల్లు లేని పేదలు ఆర్థిక ఇబ్బందులతో ఇండ్లు నిర్మించుకోలేకపోతున్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించి, వారికోసం ప్రత్యేక నిబంధనలను రూపొందించి, సొంతింటి కల నిజం చేసేందుకు కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ నిబంధనలతో ఇండ్లు లేని నిరుపేదలు సొంతింటి కలక్కు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆశయం అయిన పేదోళ్ల సొంతింటి కల నెరవేరాలంటే ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో నిబంధనలను పూర్తిగా తొలగించి, ఆర్థిక స్థామత లేని నిరుపేదలకు ప్రభుత్వమే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేదోళ్ళ సొంతింటి కల అయ్యేంతవరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు దడిపల్లి ప్రభాకర్, కార్యదర్శి పిట్టల చంద్రయ్య, నాయకులు చింతకింది సోమరాజు, సైదులు, బరిగేల నారాయణ, ముక్కిడి నరసింహ, బరిగేల సూర్యనారాయణ, ముక్కమూల స్వామి, తదితరులు పాల్గొన్నారు..

# తాగునీటి సమస్యపై ఫిర్యాదు వస్తే అధికారులపై కఠిన చర్యలు

పన్నుల వసూలు పూర్తి కావాలి.. గ్రామాల్లో మౌలిక వసతులపై ఎమ్మెల్యే ఆనందరావు కీలక ఆదేశాలు

అనధికార లేఅవుట్లపై ఎమ్మెల్యే ఆనందరావు సీరియస్..

నిబంధనలు అతిక్రమిస్తే లీగల్ నోటీసులు తప్పవు!






**అమలాపురం ఏప్రిల్ 13 (అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నియోజకవర్గంలోని ఏ ఒక్క గ్రామంలోనూ తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు స్పష్టం చేశారు. సోమవారం అమలాపురం పంచాయతీరాజ్ అతిథి గృహంలో పంచాయతీరాజ్ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు, ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారుల పనితీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. గతంలో అధికారులు వారం వారం వచ్చి పరిపాలనపై వివరణ ఇచ్చేవారని, కానీ ప్రస్తుతం నెలకోసారి కూడా కనిపించడం లేదని మండిపడ్డారు. ప్రభుత్వం ఒకటో తేదీనే జీతాలు ఇస్తున్నప్పుడు, ఉద్యోగులు కూడా అంతే బాధ్యతగా ప్రజలకు సేవ చేయాలని హితవు పలికారు. ముఖ్యంగా వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సరఫరాకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, జూన్ 15 వరకు కాలువలు మూసివేసే అవకాశం ఉన్నందున చెరువులను నీటితో నింపాలని ఆదేశించారు. నీటి సమస్య పరిష్కారానికి అవసరమైన నిధుల కోసం 15 రోజుల్లోగా హౌస్ టాక్స్ వసూలు పూర్తి చేయాలని, తాగునీటి విషయంలో తనకు ఒక్క ఫోన్ కాల్ వచ్చినా సంబంధిత కార్యదర్శే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. నియోజకవర్గంలోని పేరూరు, కామనగరువు, భట్నవిల్లి , బండారులంక వంటి అనేక గ్రామాల్లో ఉన్న అనధికార లేఅవుట్లపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా గతంలో ప్లాన్ అప్రూవల్స్ ఇచ్చిన కార్యదర్శుల డేటా సేకరించాలని, వారికి లీగల్ నోటీసులు పంపుతామని తెలిపారు. ఎల్ఆర్ఎస్ (ూ=ూ) ద్వారా వచ్చే ఆదాయంలో 50 శాతం నిధులు తిరిగి పంచాయతీలకే వస్తాయని, కాబట్టి ఎంపీడీవోలు దీనిపై ప్రత్యేక దృష్టి సారించి ఆదాయ వనరులను పెంచాలని సూచించారు. తాగునీటితో పాటు పారిశుధ్యం, విద్యుత్ సమస్యలపై కూడా అధికారులు అలసత్వం వహించకూడదని ఎమ్మెల్యే కోరారు. దోమల నివారణకు బ్లీచింగ్, ఫాగింగ్ వంటి చర్యలు చేపట్టాలని, విష జ్వరాలు ప్రబలకుండా చూడాలని ఆదేశించారు. వీధి దీపాలు, వంగిపోయిన స్తంభాల సమస్యలను విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని వెంటనే పరిష్కరించాలన్నారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా మ్యాన్ డేస్ టార్గెట్‌ను ఈ వేసవిలోనే పూర్తి చేయాలని, అలాగే 'సూర్య ఘర్' పథకం కింద ప్రతి ఇంటిపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకునేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. రానున్న లోకల్ బాడీ ఎన్నికల ఫలితాలు అధికారుల ప్రస్తుత పరిపాలనపైనే ఆధారపడి ఉంటాయని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని తెలిపారు. 15 రోజుల తర్వాత మళ్లీ సమీక్ష నిర్వహిస్తానని, అప్పటికి పన్నుల వసూలు, తాగునీటి పనులపై స్పష్టమైన నివేదికలతో రావాలని ఎమ్మెల్యే ఆనందరావు అధికారులను ఆదేశించారు. ఈ సమావేశం లో అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, డి సి ఎం ఎస్ చైర్మన్ పెచ్చేట్టి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# వినుకొండ హోటల్ నిర్వాహకులకు స్వచ్ఛత అవార్డులు పంపిణీ చేసిన

మున్సిపల్ కమిషనర్ : కే శివ రామ్ ప్రసాద్...






**ఏప్రిల్ 13 (అఖండ భూమి న్యూస్):** పట్టణాన్ని స్వచ్ఛ వినుకొండగా తీర్చిదిద్దే లక్ష్యంతో, స్వచ్ఛ సర్వేక్షన్ 2025-26లో భాగంగా మున్సిపల్ కౌన్సిల్ హాల్ నందు హోటల్ నిర్వాహకులకు 'స్వచ్ఛ అవార్డు' మరియు ప్రతిభ పురస్కారాల ప్రదానోత్సవం జరిగింది. ప్రభుత్వ చీఫ్ విప్ వినుకొండ శాసనసభ్యులు జీ.వి. ఆంజనేయులు ఆదేశాల మేరకు, స్పెషల్ ఆఫీసర్ సిద్ధలింగమూర్తి సూచనలతో మున్సిపల్ కమిషనర్ కోడూరి శివరాం ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు హోటళ్లలో ప్లాస్టిక్ వస్తువులకు బదులుగా స్టీల్ ప్లేట్లు, అరిటాకులు వాడుతూ పర్యావరణ పరిరక్షణకు సహకరిస్తున్న ఆంజనేయ విలాస్ మేనేజ్మెంట్ ఇ. సూరిబాబు, హోటల్ చందమామ మేనేజ్మెంట్ బి శ్రీనివాసరావు, హోటల్ సింధూరి మేనేజ్మెంట్ పి లక్ష్మణ్, మరియు 99 సుభాని బిర్యానీ హౌస్ నిర్వాహకులకు ఇట్లాపురం సుభాని కు పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. హోటళ్లలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్, కవర్లు మరియు వాటర్ బాటిళ్లను పూర్తిగా నిషేధించి, పర్యావరణ హితమైన ప్రత్యామ్నాయాలను వాడాలని కోరారు. తడి, పొడి వ్యర్థాలను విభజించి మున్సిపల్ వాహనాలకు అందించాలని, వంటగది మరియు డైనింగ్ ఏరియాను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అదేవిదంగా భోజనము వడ్డించే హోటల్ సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తలు. వ్యక్తిగత పరిశుభ్రత చేతులు సబ్బుతో తరచుగా కడుక్కోవాలి,శుభ్రమైన యూనిఫామ్, గ్లవ్స్ ధరించాలి గోర్లు చిన్నగా ఉంచుకోవాలి జుట్టును కవర్ చేయాలి (హెయిర్ నెట్)వడ్డించే సిబ్బంది కి ప్రతి నెల హెల్త్ క్యాంపు తప్పనిసరిగా నిర్వహించాలని, హెయిర్ క్యాప్స్, ధరించాలని, ఆదేశించారు. పట్టణ స్వచ్ఛతలో హోటల్ యజమానులందరూ బాధ్యతగా భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఇస్మాయిల్, ఏ.ఐ ఐ.ఎల్.ఎస్.జి. జిల్లా కో ఆర్డినేటర్ శివ పార్వతి , శానిటరీ సెక్రటరీలు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# 104 కుటుంబాలకు 60 లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన... జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్





**కాకినాడ జిల్లా జగ్గంపేట ఏప్రిల్ 13 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట నియోజకవర్గంలోని104 లబ్ధిదారులకు 60 లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం రావులమ్మ నగర్ లోని తన క్యాంపు కార్యాల యంలో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు జీను మణిబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జ్యోతుల నవీన్ మాట్లాడుతూ.. ఆపదలో ఉన్నవారికి అండగా సీఎం చంద్ర బాబు నాయుడు నిలిచారని పేర్కొంటూ కృతజ్ఞతలు తెలి పారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. కులం మతం చూడకుండా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు తీసుకువస్తున్నారని ముఖ్యంగా నాయకులు గ్రామాల్లో ఎవరికైనా అనారోగ్యం బారిన పడిన వారిని పరామర్శించి వారికి ముఖ్యమంత్రి సహాయనిధి గురించి తెలియజేయాలని అదేవిధంగా చెక్కులు తీసుకున్న లబ్ధిదారులు గ్రామాల్లో తిరిగి ముఖ్యమంత్రి సహాయనిధి పథకం గురించి తెలియజేయాలని ఆయన అన్నారు. జగ్గంపేట నియోజకవర్గంలో 541 మందికి దాదాపు 15 కోట్ల 50 లక్షల రూపాయలు ఇప్పటివరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదలకు లబ్ది చేకూర్చామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడపా భరత్, ఎస్వీఎస్ అప్పలరాజు, కోర్పు సాయి తేజ, జీను మణిబాబు, పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, పిల్లా చంటిబాబు, కందుల చిట్టిబాబు, రేఖ బుల్లి రాజు, బుర్రి సత్తిబాబు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, కన్నబాబు, ఉంగరాల రాము, కుంచే రాజా, జాస్తి వసంత్, బొల్లం రెడ్డి రామకృష్ణ, ముసిరెడ్డి నాగేశ్వరరావు, ఉప్పలపాటి బుల్లెబ్బు పాఠం శెట్టి రవి, య ర్రంశెట్టి బాబ్జి సర్వసిద్ధి లక్ష్మణరావు, పీల మహేష్, పురం శెట్టి శివాజీ, రామకుర్తి నరసింహ అధిక సంఖ్యలో కూటమి నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## జగ్గంపేటలో అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా కాంస్య విగ్రహ శంకుస్థాపన మహోత్సవం కు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు ఆహ్వానం



**కాకినాడ జిల్లా జగ్గంపేట ఏప్రిల్ 13 (అఖండ భూమి న్యూస్):** స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఆదివారం జగ్గంపేట జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీన జరగబోయే అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలకు అంబేద్కర్ స్మారక మందిరం కాంస్య విగ్రహం శంకుస్థాపన మహోత్సవానికి జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు జ్యోతుల నెహ్రూకు ఆహ్వాన పత్రం అందించి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జగ్గంపేట మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు సాంబత్తుల చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి ఉత్సవాలు జగ్గంపేటలో జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని అదే రోజున అంబేద్కర్ స్మారక మందిరం కాంస్య విగ్రహం ఏర్పాటు చేయడానికి శంకుస్థాపన మహోత్సవం నిర్వహించేందుకు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు ఆహ్వాన పత్రం అందించామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట జై భీమ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## స్వర్గీయ వరుపుల రాజాకు సర్వీస్ ఎక్స్ లెన్స్ లైఫ్ టైం అవార్డు రావడంపై వెన్నా శివ హర్షం



**ప్రత్తిపాడు,(అఖండభూమి న్యూస్ ఏప్రిల్ 13 ):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ భర్త స్వర్గీయ వరుపుల రాజాకు సర్వీస్ ఎక్స్ లెన్స్ లైఫ్ టైం,ఏఎన్ఎన్ మహా అవార్డు రావడంపై రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ హర్షం వ్యక్తం చేశారు.ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రజలకు రాజా చేసిన సేవలకు గుర్తింపుగా ఆయన మరణానంతరం ఏఎన్ఎన్ మహా చానల్ 2024-2026 అవార్డుల ప్రధానోత్సవంలో భాగంగా ఈ అవార్డును ప్రకటించింది.హైదరాబాదులో ఇటీవల నిర్వహించిన సభలో ఈ అవార్డును కేంద్రమంత్రి కిషన్ రెడ్డి,ఛానెల్ సీఈవో రామచంద్రరెడ్డి చేతుల మీదుగా వరుపుల రాజా సోదరి క్రాంతి అందుకున్నారు.ఈ సందర్భంగా వెన్నా శివ మాట్లాడుతూ రాజా ప్రజా సేవకే జీవితాన్ని అంకితం చేశారన్నారు.ఆయన స్ఫూర్తితో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు.వరుపుల రాజా భౌతికంగా మన మధ్య లేకపోయినప్పటికీ ఆయన చేసిన సేవా కార్యక్రమాల ద్వారా అందరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు నిలిచిపోయారన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా చెట్లను నరికిన వెంచర్నిర్వాహకులు, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసిన వార్డు సభ్యులు శేఖర్....



**యాదగిరిగుట్ట ఏప్రిల్ 13 (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని మల్లాపురం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా నాటిన చెట్లను నిబంధనలకు విరుద్ధంగా కొట్టిన సదర్ వెంచర్ నిర్వాహకులు, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం నాడు గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు కర్రె చంద్రశేఖర్ జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన అఖండ భూమి న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటాలని గుర్తు చేశారు. ఆ మొక్కలు పెరిగి ప్రస్తుతం పెద్దగా అయ్యాయని అన్నారు. గ్రామంలోని సర్వేనెంబర్ 93లో గల వెంచర్ నిర్వాహకులతో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచులు లోపాయికారి ఒప్పందం కుదుర్చుకొని, వారి వ్యక్తిగత అవసరాల కోసం ఎలాంటి అనుమతులు తీసుకోకుండా, పచ్చని చెట్లను నరకడం సమంజసం కాదని అన్నారు. ఎలాంటి అనుమతులు తీసుకోకుండా చెట్లను మరచిన సదర్ వెంచర్ నిర్వహకులు, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు...

## రోడ్డు ప్రమాదాల నివారణ కోసం అన్ని రకాల చర్యలు తీసుకోవాలి

అధికారులను కోరిన సిపిఎం మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు....





**సారపాక ఏప్రిల్ 13. (అఖండభూమి న్యూస్):** రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రభుత్వం, అధికారులు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు కోరారు. సోమవారం నాడు భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలోని సారపాక గ్రామంలో రామ సర్పంచ్ గుగులోత్ కిషోర్ శివరాం నాయక్ అధ్యక్షతన జరిగిన సభకు ఎస్సై మేడ ప్రసాద్ తో పాటు ఇతర అధికారులు పాల్గొనగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సారపాక ప్రాంతంలో నిత్యం ప్రమాదాలు జరగకుండా అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఐటీసీ, బిపిఎల్ నుండి భద్రాచలం బ్రిడ్జి వరకు ఇరువైపులా వాహనాలు కాకుండా చూడాలని కోరారు. యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం నెలకొన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. సారపాక ప్రధాన క్రీడలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, ఉదయం, సాయంత్రం పోలీసులను నియమించాలని సూచించారు. సారపాకలో దొంగతనాలు పెరిగిపోతున్నాయని అన్నారు. దొంగతనాల నివారణ కోసం పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించాల్సిన అవసరం ఉందని చెప్పారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడి నిత్యం దొంగతనాలు జరుగుతున్నాయని అనుమానం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై ప్రసాద్ మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం అన్ని రకాల చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలు పోలీసులకు సహాయ సహకారాలు అందించి, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వేసవి సెలవుల్లో జల ప్రమాదాల నివారణపై అవగాహన

అధికారుల సమన్వయ సమావేశం



**జి.మాడుగుల, ఏప్రిల్ 13 (అఖండ భూమి న్యూస్):** వేసవి సెలవుల నేపధ్యంలో జలపాతాలు, గెడ్డలు, వాగులు వద్ద జరిగే ప్రమాదాలను నివారించేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని సీఐ శ్రీనివాసరావు, ఎంపీడీవో డేవిడ్ రాజు నిర్ణయించారు. ఈ మేరకు జి.మాడుగుల ఎంపీడీవో కార్యాలయంలో సీఐ శ్రీనివాసరావు, ఎస్సై సాయిరాం పడాల్ మరియు మండల స్థాయి అధికారులతో సమన్వయ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో చెరువులు, జలపాతాలు, వాగులు వంటి ప్రమాదకర నీటి వనరుల వద్ద ప్రజలు జాగ్రత్తలు పాటించాల్సిన అవసరాన్ని వివరించారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత నిర్లక్ష్యంగా ఈ ప్రాంతాలకు వెళ్లి ప్రమాదాలకు గురికాకుండా గ్రామ స్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్ని శాఖలకు సూచనలు జారీ చేశారు. తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. అనంతరం ఎస్సై సాయిరాం పడాల్, తహసీల్దార్ రాజ్ కుమార్, ఇతర అధికారులతో కలిసి గుర్రాయి జలపాతం, వై. కంఠవరం జలపాతం ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామస్తులకు ప్రమాదాలపై అవగాహన కల్పించి, ప్రమాదకర ప్రదేశాలకు వెళ్లవద్దని, భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని హెచ్చరించారు. పిల్లలను జలపాతాలకు అనుమతించ వద్దన్నారు. వేసవి కాలంలో జల వనరుల వద్ద అప్రమత్తంగా ఉండి ప్రాణ నష్టాలు జరగకుండా చూసుకోవాలని అధికారులు సూచించారు. డిప్యూటీ ఎంపీడీవో విజయలక్ష్మి, పంచాయతీ, అటవీశాఖ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నవరం దేవస్థానం బోర్డు సభ్యులుగా నియమితులైన శుభ సందర్భంగా అన్నా క్యాంటీన్ లో పేదలకు అన్నదానం చేసిన పాలచర్ల నాగేంద్ర చౌదరి





**కాకినాడ జిల్లా జగ్గంపేట ఏప్రిల్ 13 (అఖండ భూమి న్యూస్):** స్థానిక కాకినాడ రోడ్ లోని ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో గత ఐదు సంవత్సరాలుగా ప్రతి సోమవారం పేదలకు ఉచితంగా అన్నదానం నిర్వహిస్తున్నారు. టిడిపి యువనేత, భారతీయ ధర్మ పరిషత్ కార్యనిర్వాహక రాష్ట్ర అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి కి అన్నవరం దేవస్థానం బోర్డు సభ్యులుగా నియమితులైన సందర్భంలో ఈ వారం ఆయన ఆర్థిక సహాయంతో 500 మందికి ఉచితంగా అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేంద్ర చౌదరి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా మా ప్రియతమ నాయకులు జ్యోతుల నెహ్రూ, నవీన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో అతి తక్కువ డబ్బులు తీసుకుని అన్నా క్యాంటీన్లో అన్నదానానికి సహకరిస్తున్నానని ఈ వారం నాకు కూటమి ప్రభుత్వం, మా నాయకులు ఆశీస్సులతో నాకు అన్నవరం బోర్డు సభ్యుడుగా నియమించిన సందర్భంగా 500 మందికి అన్నదానం నిర్వహించామని అన్నారు. జ్యోతుల నెహ్రూ స్ఫూర్తితో ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాలు అనేకం చేస్తున్నానని పేదవారికి ఆకలి తీర్చుటలో వచ్చే ఆనందం మరుపు రానిదని వచ్చేవారం ప్రభుత్వ అన్న క్యాంటీన్ ప్రారంభించేశీదుకు చర్యలు తీసుకుంటున్నారని నాగేంద్ర చౌదరి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, శీను మణిబాబు జీను మణిబాబు, కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, మండపాక అప్పన్న దొర, వేములకొండ జోగారావు, పీలా మహేష్, బద్ది సురేష్, నాగిరెడ్డి అనిల్, వాన శక్తి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## అడవులను కాపాడుకోవడం అందరి బాధ్యత



**జి.మాడుగుల, ఏప్రిల్ 13 (అఖండ భూమి న్యూస్):** అడవులను సంరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జి.మాడుగుల రేంజ్ అటవీ శాఖ ఎఫ్ఎం-వో బాబురావు తెలిపారు. జి.మాడుగుల మండలంలోని ములగరువు గ్రామంలో "అడవుల్లో నిప్పు -- మానవాళి మనుగడకే ముప్పు" అనే అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అడవుల్లో జరిగే అగ్ని ప్రమాదాల నివారణపై ప్రజలకు వివరించారు. నిర్లక్ష్యంగా నిప్పు పెట్టడం, పొగ త్రాగడం వంటి చర్యలు అగ్ని ప్రమాదాలకు దారి తీస్తాయని హెచ్చరించారు. అడవులను కాపాడితేనే పర్యావరణ సమతుల్యత నిలుస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ ఎఫ్‌బీవోలు శ్రీనివాస్ ప్రసాద్, సర్దార్, ఎబీవోలు దివ్య, గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన ఆంధ్రప్రదేశ్" కూటమి ప్రభుత్వం లక్ష్యం-మంతెన వెంకటరమణ

ఉత్తరకంచిలో సిడిపివో పద్మావతి ఆధ్వర్యంలో 8వ పోషణ పక్వాడ..



**ప్రత్తిపాడు,(అఖండభూమి న్యూస్ ఏప్రిల్ 13 ):** ప్రత్తిపాడు మండలం ఉత్తరకంచిలో ఐసిడిఎస్ సిడిపివో పద్మావతి ఆధ్వర్యంలో 8వ పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఉత్తరకంచి తాజా మాజీ సర్పంచ్ మంతెన వెంకటరమణ హాజరై "ఆరోగ్యవంతమైన ఆంధ్రప్రదేశ్" కూటమి ప్రభుత్వం లక్ష్యమని పేర్కొన్నారు. గర్భిణీ స్త్రీలు మరియు బాలింతల్లో పోషకహార అవగాహన పెంచడం మనందరి బాధ్యత అన్నారు. సిడిపివో పద్మావతి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు, తల్లిదండ్రులకు పోషకాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తల్లులు ఏ విధమైన పోషకాహారం తీసుకోవాలి, చిన్న పిల్లలను ఎలా సంరక్షించాలి అనే అంశాలపై వివరించారు. గర్భిణీ స్త్రీలు పోషకాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. అలాగే 0 నుండి 6 సంవత్సరాల లోపు పిల్లల మెదడు అభివృద్ధి 80 శాతం వరకు ఈ దశలోనే జరుగుతుందని, కాబట్టి తల్లిదండ్రులు పిల్లలపై ప్రేమ, శ్రద్ధ చూపించాలని తెలిపారు. పిల్లలను జంక్ ఫుడ్స్‌కు దూరంగా ఉంచడంతో పాటు మొబైల్ ఫోన్ వినియోగం తగ్గించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు శీరం శ్రీను, అంగన్వాడి టీచర్లు రత్నం, పద్మ, మేరీ కుమారి మరియు గర్భిణీ స్త్రీలు, తల్లులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు - అర్బన్ సీఐ రమేష్




**చిలకలూరిపేట ఏప్రిల్ 13 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని క్రమబద్ధీకరించేందుకు అర్బన్ సీఐ రమేష్ సోమవారం ఆయన గడియారస్థానం సెంటర్ నుండి కళా మందిర్ సెంటర్ వరకు రహదారికి ఇరువైపులా ఉన్న దుకాణదారులతో మరియు వాహనదారులతో మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వ్యాపారులు తమ సామాగ్రిని రోడ్లపైకి రాకుండా చూసుకోవాలని, వినియోగదారుల వాహనాలు క్రమపద్ధతిలో పార్కింగ్ చేసేలా బాధ్యత తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా రహదారిపై అడ్డదిడ్డంగా వాహనాలను నిలిపివేసి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. "ట్రాఫిక్ అంతరాయం కనిపిస్తే చూస్తూ ఊరుకోం, నిబంధనలు అతిక్రమించి వాహనాలను రోడ్డు మీద నిలిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం" అని స్పష్టం చేశారు. వీరితోపాటు ఎస్సై చెన్నకేశవులు, ఎస్సై సోమేశ్వరరావు, ట్రాఫిక్ పోలీసులు, పలువురు పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ధర్మవరంలో అంబేద్కర్ భవనానికి టైల్స్ వేయించిన వైసీపీ నాయకులు ముదునూరి

రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన మురళీ కృష్ణంరాజు



**ప్రత్తిపాడు,(అఖండభూమి న్యూస్ ఏప్రిల్ 13 ):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ భవనానికి ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నాయకులు, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు తన సొంత నిధులు రూ.50 వేలు వ్యయంతో టైల్స్ ఏర్పాటు చేసారు. ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన ముదునూరి మురళీ కృష్ణంరాజు సోమవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు మరింత అవసరమని, అంబేద్కర్ ఆశయాల ప్రకారం సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని ముదునూరి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముదునూరిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యాళ్ల ఏసు, జువ్వల ముసలయ్య, యాళ్ల రాంబాబు (రాము), రాపా గుర్రాజు, రాపా అప్పన్న, సిద్ధాంతపు రాజశేఖర్, కోలా తాతబాబు, బొల్లు నాగేశ్వరరావు, మాజీ వైస్ సర్పంచ్ జువ్వల సత్యనారాయణ, తూపాటి బాబ్జి, దడాల నాగభూషణం, రాపా రాజేష్, మారెళ్ళ అప్పన్నబాబు, దడాల అప్పారావు, ఇంటి వీర్రాజు, అంబటి గణేష్ తదితర అంబేద్కర్ యువత సభ్యులు పాల్గొన్నారు.


## ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి సీఎం సహాయనిధి ద్వారా ఆదుకుంటాం



**(రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జి: సిహెచ్ రాంబాబు. రేపల్లె ఏప్రిల్ 13 (అఖండ భూమి న్యూస్):** మంత్రి అనగాని సత్యప్రసాద్ పేద కుటుంబంలోని ఏ ఒక్కరు కూడా అనారోగ్యంతో బాధపడుతూ ఇబ్బంది పడకూడదని లక్ష్యంతో సీఎం సహాయనిది ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో 46 మంది లబ్ధిదారులకు 44 లక్షల రూపాయలు విలువైనటువంటి సీఎం సహాయ నిధి చిక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనారోగ్యంతో ఏ ఒక్కరు కూడా ఆర్థికంగా ఇబ్బంది పడకూడదని త్వరితగతిన వారికి ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. వైద్యం అత్యవసరమైన పరిస్థితి ఎల్వోసి పత్రాలు సైతం సమంత హాస్పిటల్కు మంజూరు చేసి భారీతునికి వైద్య సహాయం అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో అనగాని శివప్రసాద్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అధికారుల తీరుపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తా

-ప్రజా ప్రతినిధులను పట్టించుకోవడం లేదు..




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ ఏప్రిల్ 13 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, ప్రజల చేతిలో నూతనంగా ఎన్నికైన పాలకవర్గం సభ్యులను మున్సిపల్ అధికారులు పట్టించుకోవడంలేదని ఓ ప్రజా ప్రతినిధి ఆగ్రహంతో ఉన్నారు. అధికారుల తీరుపై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తానని ఆవేదనతో అన్నారు. ఏ విషయంలో ప్రజా ప్రతినిధుల మాటలను వినడం లేదని, అమర్యాదగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. అధికారుల తీరు ఎంతో బాధిస్తుందన్నారు. మూడు నెలల్లోనే అధికారులు ముక్కిడిస్తున్నారని, మున్సిపల్ కార్యాలయంలో ఏం పనులు జరుగుతున్నాయో తెలియక అయోమయం ఏర్పడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ పరిధిలో ఏం పనులు జరుగుతున్నాయో తెలుసుకోవలసిన బాధ్యత మాకుందనీ, సమాధానం చెప్పవలసిన బాధ్యత అధికారులకు ఉందని అన్నారు. అధికారుల తీరు మార్చుకోకపోతే జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయక తప్పదు అన్నారు.

**బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లకు సహకరిస్తున్నారు**

అధికార పార్టీ కౌన్సిలర్లు చెప్పిన వినని అధికారులు, బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు చెబితే ఎలా వింటున్నారని ఆయన ప్రశ్నించారు. కమిషనర్ తో సహా అధికారులు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లను పట్టించుకోవడంలేదని ఓ ప్రజా ప్రతినిధి ఆవేదన వ్యక్తం చేశారు. నూతన పాలకవర్గం ఏర్పాటు కావడంతో అధికారులకు మింగుడు పడడం లేదని, పాలకవర్గానికి చిన్న చూపు తో చూస్తున్నారని తెలిపారు.

# ప్రమాదంలో భారత రాజ్యాంగం

ఆర్ఎస్ఎస్ బిజెపి కుట్రల నుంచి రాజ్యాంగాన్ని కాపాడుకుందాం.

రాజ్యాంగ హక్కులైన 8 గంటల పని, కనీస వేతనాలు, సామాజిక భద్రత లను రద్దు చేసిన బిజెపి, మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెపుదాం.

బీజేపీ, మోడీ విధానాలకు భజన చేస్తూన్న రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం 10 గంటలు పని చెయ్యాలని జీ ఓ ఇచ్చింది.

డా:బీ ఆర్ అంబేద్కర్ కోరిన సోషలిజన్ని సాధించడమే కార్మిక వర్గ కర్తవ్యం.




**బెల్లంపల్లి ఏప్రిల్ 13(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా సిఐటియు బెల్లంపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో చల్లూరి దేవదాస్ అధ్యక్షతన సోమవారం రాజ్యాంగ పరిరక్షణ - సవాళ్ళు అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా అబ్బోజు రమణ సిఐటియు మంచిర్యాల జిల్లా అధ్యక్షులు, సంకె రవి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు హాజరై వారు మాట్లాడుతూ...దేశానికి స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు గడిసిపోతున్న అధికారంలో ఉన్న కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాలు రాజ్యాంగ హక్కులను కార్మికులకు అందించలేకపోయాయి. రాజ్యాంగంపైన ప్రమాణం చేసిన ప్రజా ప్రతినిధులు ఆచరణలో మను ధర్మాన్ని అమలు జరుపుతున్నారు. దీనివలన రాజ్యాంగ హక్కులైనా ఉచిత విద్య, వైద్యం, ఉపాధి, తిండి, రక్షణ ప్రజలు పొందలేకపోతున్నారు. నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి మోడీ ప్రభుత్వం రాజ్యాంగ హక్కులైన 8 గంటల పనిని, సామాజిక భద్రత, సమ్మె హక్కులను రద్దుచేసింది. కార్మిక వర్గ శ్రమను కార్పొరేట్ సంస్థలు దోచుకునే విధంగా 4 లేబర్ కోడ్ లను తీసుకురావడం జరిగిందన్నారు. ఈ విధానం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నాయకత్వంలో రచించబడిన భారత రాజ్యాంగ స్ఫూర్తికే విరుద్ధం. దేశ ప్రజలు తమకు నచ్చిన మతల్లో ఉంటూ ఆచారాలను పాటించే హాక్కు ఇస్తే నేడు బీజేపీ మతలతో, ఆచారాలతో రాజకీయాలు చేస్తు రాజకీయ పబ్బం గడుపుతున్నదన్నారు. స్వేచ్ఛగా మాట్లాడే, అభిప్రాయాలను వ్యక్తం చేసే హాక్కును హరిస్తున్నదన్నారు. రాజ్యాంగ స్థానంలో మనుధర్మ శాస్రాన్ని అమలు చేస్తూ మూడు వేల సంవస్తరాల క్రితం ఉన్న వెనుకబాటు రోజుల్లోకి దేశాన్ని తీసుకు వెళ్లడం కోసం కుట్రలు చేస్తున్నదన్నారు. ఆర్ఎస్ఎస్ బీజేపీ కుట్రల నుంచి భారత రాజ్యాంగాన్ని కాపాడుకుంటేనే దేశ ప్రజలకు, కార్మికులకు మేలుజరుగుతుందన్నారు. డా.బీఆర్ అంబేద్కర్ కోరుకున్న విదంగా సోషలిజన్ని సాధించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్వాతి, ఒద్ది రవీందర్, భగత్, కమల్, రాజేష్, సింగయ్య, రాజమౌళి, సందీప్, విశ్వనాధ్, మోహన్, శివశంకర్, పుష్పలత, శాంత, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు...

## ఉపాధి హామీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏప్రిల్ 20, 21న ఎంపీడీవో కార్యాలయల ముందు నిర్వహించే ఆందోళన కార్యక్రమాలను జయప్రదం చేయండి

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు....




**చౌటుప్పల్ ఏప్రిల్ 13. (అఖండభూమి న్యూస్):** ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏప్రిల్ 20, 21న ఎంపీడీవో కార్యాలయాల ముందు నిర్వహించే ఆందోళన కార్యక్రమాలకు కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నరసింహ పిలుపునిచ్చారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని పెద్ద కొండూరు గ్రామంలో ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించిన అనంతరం మండల కేంద్రంలోని వ్యవసాయ కార్మిక సంఘం కార్యాలయంలో నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఉపాధి హామీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం, కేంద్రంలోని బిజెపి సంకీర్ణ ప్రభుత్వానికి సారధ్యం వహిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన విబిజి రాంజీ చట్టం రద్దు చేయాలని కోరుతూ ఏప్రిల్ 20, 21న జిల్లావ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలోని ఎంపీడీవో కార్యాలయంలో ఆందోళన నిర్వహిస్తున్నామని చెప్పారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎన్నో పోరాటాల ఫలితంగా తీసుకువచ్చిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి, రద్దుచేసి, నూతనంగా విబిజి రాంజీ చట్టాన్ని తీసుకువచ్చి, కార్మికుల పొట్టలు కొడుతున్నారని ఆరోపించారు. చట్టంలో ఉన్న హక్కులను తొలగించి భూములపై, పెట్టుబడుదారులపై ఆధారపడే విధంగా నూతన చట్టం తీసుకువచ్చారని అన్నారు. ఈ కేవైసీ పేరుతో కూలీలకు ఉపాధి లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. ఉపాధికి పోతే డబ్బులు రావని, సరైన వేతనం రాదని, ప్రదేశాలలో నీడ కోసం టెంట్లు, త్రాగడానికి నీళ్లు, అత్యవసర వైద్య సహాయం కోసం మెడికల్ కిట్లు, బీమా సౌకర్యం లేక కార్మికులు నిత్యం భయపడుతూ ప్రాణాలను అరిచేతులు పెట్టుకొని ఉపాధి పనులకు వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం పేదలను ఉపాధికి దూరం చేయడానికి విబిజి రాంజీ చట్టం తెచ్చారని ఆరోపించారు. దేశవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, వ్యవసాయ కూలీలు నూతన చట్టాన్ని రద్దు చేయమంటే ఎందుకు చేయడం లేదని మోడీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని తిరిగి నిలబెట్టుకునేందుకు, నూతన చట్టం రద్దు కోసం కార్మికులు ఐక్యంగా జిల్లా వ్యాప్తంగా 20, 21న నిర్వహిస్తున్న ఆందోళన కార్యక్రమాలకు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి రాష్ట్ర నాయకులు గంగాదేవి సైదులు అధ్యక్షత వహించగా నాయకులు మానే సాలయ్య, యాట బాలరాజు, నేరడి మహేష్, జంగం అంజయ్య, గవ్వల చంద్రయ్య, నీల శ్రీను, కొంతం శ్రీనివాస్ రెడ్డి, సత్తమ్మ, పెద్ద కొండూరు గ్రామానికి చెందిన జక్కిడి రమణారెడ్డి, బాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, గూడూరు బాల్రెడ్డి, సంజీవ, రమేష్, ధోతి కేతమ్మ, జక్కడి కలమ్మ, పాక అండాలు, గూడూరు కలమ్మ, ఊదరి కేతమ్మ, గుండెబోయిన పద్మ, బాలమణి, తదితరులు పాల్గొన్నారు....

## పార్లమెంట్ సీట్ల పెంపు, అసెంబ్లీ సీట్ల పెంపు వద్దని అసిస్టెంట్ కలెక్టర్ కు వినతి



**బెల్లంపల్లి ఏప్రిల్ 13(అఖండ భూమి న్యూస్):** తెలంగాణ నియోజకవర్గల పెంపు వద్దు మాజీ ఎమ్మెల్యే, ఎంపిలకి (ప్రజా దనం)పెన్షన్ రద్దుపై నేడు జిల్లా కలెక్టర్ కు సోమవారం ప్రజావాణిలోవినతి పత్రం ఇవ్వడం జరిగింది. మన భారత దేశంకి స్వాతంత్రం వచ్చి దాదాపు 79 ఏళ్లు ఐనను స్వర్గీయ అంబేద్కర్ రాసిన రాజ్యాంగము ప్రకారం ప్రజల హక్కులు భంగం కలగడము, నేడు సామాన్యుడు అనారోగ్యంతో ఇబ్బందులు పడితె ప్రభుత్వ హాస్పిటల్ లో వైద్యం పొందడం కానీ మనం వోటువేసి గెలిచిన ప్రజాప్రతినిధులు వారు ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్లిన ప్రభుత్వం లక్షల రూపాయలు ఖర్చు పెట్టి వైద్యము చేయడంపై వోట్ వేసిన ప్రతి నిరుపేద వోట్ రు కి ప్రభుత్వం అందించే రేషన్ కార్డ్ ద్వారా ఉచిత వైద్యం సహాయం అందకపోవడం అలాగే నేడు దేశంలో మాజీ ఎమ్మెల్యే లకు, ఎంపిలకి పెన్షన్ ఇస్తూన్న సెంట్రల్ గవర్నమెంట్ మరి స్థానిక సంస్థలోని మాజీ ప్రజా ప్రతినిధులకు పెన్షన్ ఎందుకు అమలు కాలేదు స్వర్గీయ అంబేద్కర్ రాసిన రాజ్యాంగములో ఆర్టికల్ 14లో సామాన్యుడు నుంచి ప్రెసిడెంట్ వరకు ఒక చట్టంపై ఎందుకు వివక్ష అని, నేడు దేశంలో ప్రభుత్వం ఉద్యోగం కోసం మినిమం 10వ తరగతి నిబంధనలు ఉన్నాయి. మరి చట్టసభలో ఎంపిక ఐన వారికి ఎలాంటి అర్హత లేక పోవటం తెలంగాణ రాష్ట్ర విద్యావంతుల వేదిక ద్వారా ఎమ్మెల్యేలకి ఎంపిలకి మినిమం డిగ్రీ నిబంధనలు ఉండాలని, స్థానిక సంస్థ అభ్యర్థికి 12 పాస్ ఇంటర్ నిబంధనలు ఉండాలని మేము రాజ్యాంగ బద్ధమూగ స్వర్గీయ అంబేద్కర్ ఇచ్చిన వ్యక్తిగత స్వేచ్ఛ జీవించే హక్కులపై ఈనెల 2న సెంట్రల్ చీఫ్ ఎలక్షన్ కమిషనర్ కి జ్ఞానేశ్వర్ మిశ్రా ఐఏఎస్ కి వారి కార్యాలయం నిర్వచను భవన్ అశోక రోడ్డు న్యూ ఢిల్లీ 110010 లేఖ రాయడం ఒక వేళ రాజకీయ వత్తిడి వల్ల మా లేఖ పై స్పందించ క పోతే సీనియర్ కాంగ్రెస్ (ఐ)పార్టీ బిసి నాయకులుగా 100%రాజ్యాంగ బద్ధముగ సుప్రీంకోర్టు కి ఈ విషయంపై పిటీషన్ దాఖలు చేస్తామని మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కొందరు బోగస్గా ఆస్తుల ప్రకటనపై ఎన్నికలు ఫలితం తరువాత ఏసీబీ అధికారులు ఆస్తుల ప్రక్రియపై దర్యాప్తు జరపాలని విజ్ఞప్తి చేసారు. అసెంబ్లీ కి రాని మాజీ సిఎం కెసిఆర్ పై ఎన్నికలు నిబంధనలు ప్రకారం ఎమ్మెల్యే గా సస్పెండ్ చేసి గజ్వేల్ స్థానంకి ఎన్నికల నోట్ పికేష ను ఇవ్వాలని స్పీకర్ కి విజ్ఞప్తి చేసారు...

## ప్రజా కళాకారులను గుర్తించి, గుర్తింపు కార్డులను పంపిణీ చేయాలి

గుర్తింపు కార్డుల కోసం కలెక్టర్ ముందు కళాకారుల ఆందోళన....




**భువనగిరి ఏప్రిల్ 13.(అఖండభూమి న్యూస్):** అర్హులైన ప్రజా కళాకారులను ప్రభుత్వం గుర్తించి, వెంటనే గుర్తింపు కార్డులు, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కురుమిద్ద శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లాలోని కళాకారులకు గుర్తింపు కార్డులను ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించారు. అనంతరం ప్రజావాణిలో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావుకు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజానాట్యమలు కళాకారులు అనేక సంవత్సరాలుగా గుర్తింపు లేకుండా, సరైన వారి కోసం లేక, సామాజిక భద్రత లేకుండా దయనీయ పరిస్థితులలో జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కళాకారుల కష్టాలను పట్టించుకోకుండా ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబించడం తగదని అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలలో కళాకారులను ఉపయోగించుకుంటూ, అనంతరం వారికి గౌరవ వేతనం సైతం ఇవ్వకపోవడం సమంజసం కాదని అన్నారు. వెంటనే ప్రభుత్వం ప్రతి కళాకారులకు గుర్తింపు కార్డులను జారీ చేసి, కనీస పాస్కోని చట్టబద్ధం చేయాలని డిమాండ్ చేశారు. కళాకారులకు ప్రమాద బీమా, ఆరోగ్య బీమా, పెన్షన్ వంటి సామాజిక భద్రత పథకాలను వెంటనే అమలు చేయాలని కోరారు. జిల్లా కేంద్రంలో ప్రత్యేక సాంస్కృతిక భవనం నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు బుషాపాక నరసింహా, కార్యదర్శి చెక్క వెంకటేష్ లు మాట్లాడుతూ 50 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికునికి 6వేల రూపాయల ఫెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు. సాంస్కృతిక రంగానికి ప్రత్యేకంగా వెయ్యికోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. దేవస్థాన బ్రహ్మోత్సవాలలో వృత్తి కళాకారులకు ప్రదర్శన అవకాశం కల్పించాలని కోరారు. ప్రతి కళాకారులకు అవసరమైన పరికరాలను ప్రభుత్వం సబ్సిడీపై రుణాలు అందించి, కళాకారుల ఆర్థిక అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. యువతను సంస్కృతిక రంగంలోకి పోచం ఇచ్చేందుకు ప్రత్యేక నిధులు కేటాయించి, న్యాయం చేయాలని అన్నారు. తెలంగాణ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో కళాకారుల సమస్యల పరిష్కారం కోసం జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమంలో నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మూల పోచయ్య, పిట్టల శంకర్, కట్ట యాదగిరి, సోమ నరసయ్య, ఇంజ హేమలత, శ్రీనివాస్, రాజప్ప, మల్లేశం, సరిత, దుప్పేలి చౌదరి, రేణుక, సుగుణమ్మ, కృష్ణమ్మ, కవిత, ఎలేంద్ర, రేణుక, స్వామి, శంకరయ్య, పద్మ, చంద్రారెడ్డి, తేజ, లక్ష్మయ్య, మల్లేశం, అన్నమైన వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు...

## శ్రీ భాషిత ఐదవ చలివేంద్రం ప్రారంభోత్సవం




-కొత్త బస్టాండ్ సమీపంలో ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..

-మహాత్మ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ ఏప్రిల్ 13 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, భగభగ మండుతున్న ఎండలకు ప్రజలు దాహార్తితో విలవిలలాడుతున్నారు. కడుపునిండా అన్నం పెట్టకుండా వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చడం ఎంతో గొప్ప విషయమని సంకల్పించి శ్రీ భాషిత స్కూల్ కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ తన వంతు సహాయంగా వేసవికాలంలో చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. గత శుక్రవారం పాత బస్టాండ్, కొత్త బస్టాండ్, మామిడిపల్లి ఎక్స్ రోడ్, పెరికిట్ బస్టాండ్ వద్ద చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. కొత్త బస్టాండ్ సమీపంలో వాహనదారులు, పాదాచారుల దాహార్తిని తీర్చడం కోసం పోలపల్లి సుందర్ యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు విజయ అగర్వాల్, శ్రీనివాస్ అగర్వాల్, మహాత్మ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు సుంకే శ్రీనివాస్, సుంకే నిశాంత్, నూకల ఉమాపతి, యువజన కాంగ్రెస్ నాయకులు రంజిత్, ధనుష్, జాన్కంపేట్ శ్రీనివాస్ ల చేతుల మీదుగా సోమవారం మరొక చలివేంద్రాన్ని ప్రారంభింపజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగభగ మండుతున్న వేసవి కాలంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చడం ఎంతో గొప్ప విషయం అన్నారు. భాషిత పాఠశాల కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ ఇలాంటి బృహత్తర కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన నాయకులు భాషిత సుందర్ ను అభినందించారు.

అఖండ భూమి
మంగళవారం 14 - 04 - 2026

# విద్యా హార్వతలను బట్టి ఆర్టిజన్, ఎంప్లాయిస్ కన్వర్షన్ చేసి, ఏపీఎస్, ఈసీ నిబంధనలను అమలు చేయాలి

**భువనగిరి ఆర్టిజన్ ఉద్యోగుల సమ్మెకు మద్దతు తెలిపిన ఐఎఫ్టియు నేతలు....**



**భువనగిరి ఏప్రిల్ 13. (అఖండభూమి న్యూస్):** విద్యుత్ ఉద్యోగులకు విద్యాహార్వతలను బట్టి ఆర్టిజన్ ఎంప్లాయిస్ కన్వర్షన్ చేసి, ఏపిఎస్ ఈసి నిబంధనలో వర్తింపజేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు) రాష్ట్ర ఉపాధ్యక్షులు రాచకొండ జనార్ధన్, జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం నాగరాజులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నాడు గత ఆరు రోజులుగా భువనగిరి జిల్లా కేంద్రంలోని విద్యుత్ డివిజనల్ కార్యాలయం ముందు ఆర్టిజన్ ఉద్యోగులు చేస్తున్న సమ్మెలో వారు ప్రత్యక్షంగా పాల్గొని, ఐఎఫ టియు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిజిఎస్పి, డిసీఎల్ ను టిసి ఎస్పి డి సిఎల్ లలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. 2016 డిసెంబర్ 4 ముందు అన్ని హర్హతలు కలిగి ఉన్న కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్ ఆర్టిజన్లను గుర్తించాలని కోరారు. విద్యుత్ సంస్థల పనిచేస్తున్న బి గ్రేడ్ కార్మికులకు జీవో నెంబర్ 11 ప్రకారం కనీస వేతనాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గృహ జ్యోతి పథకం ద్వారా బతుకు బారకమైన బిల్ కలెక్టర్లను ఆదుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. కార్మికులకు నెలకు 30 రోజుల పని దినాలను కల్పించి, విద్యుత్ ఉద్యోగులు కోరుకున్న డిమాండ్లు అత్యంత న్యాయమైనవని అన్నారు. డిమాండ్ల ద్వారా వారి జీవన మార్పుకు దోహదపడతాయని భాషాభాగం వ్యక్తం చేశారు. వెంటనే న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు. విద్యుత్తు రంగంలో అత్యవసర పరిస్థితులలో కొనసాగుతున్న ఉద్యోగుల సమ్మె విరమణ కోసం ప్రభుత్వాలు, కంపెనీలు స్పందించి, సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. ఇప్పటికే సమ్మె ఆరు రోజులకు చేరుకున్న ప్రజలకు అసౌకర్యం కలుగుతుందని చెప్పారు. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని, విభద్రత కలిగి అంకితభావంతో పనిచేస్తున్న ఆర్టిజన్ల సమస్యల పరిష్కారం కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్న ఉద్యోగులకు ఐ ఎఫ్ టి యు అండదండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి ఊరాడి రామచంద్రు, జిల్లా నాయకులు వడ్లకొండ నాగరాజు, ఆర్టిజన్ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు....

# ఒంటరి మహిళపై దాడి చేసి బంగారం దోపిడీ

**24 గంటల్లోనే నిందితుడిని పట్టుకున్న భిక్నూర్ పోలీసులు**

**మెరుపు వేగంతో స్పందించిన పోలీసులు: దోపిడీకి గురైన 5 తులాల బంగారం రికవరీ**

**నిందితుడు అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు**

**కామారెడ్డి ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి,**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఏప్రిల్ 13 (అఖండ భూమి న్యూస్):** ఆదివారం రాత్రి సుమారు 8.30 గంటల సమయంలో భిక్నూర్ గ్రామం గాజులపేట గల్లీలో ఒంటరిగా నివసిస్తున్న ఉప్పరి లచ్చవ్వ ఇంటిలోకి గుర్తుతెలియని వ్యక్తి ప్రవేశించి, ఆమెపై రోకలి బండతో దాడి చేసి మెడలో ఉన్న బంగారు పూస్తేల తాడు మరియు గుండ్లను దోపిడీ చేసి పరారయ్యాడు. ఈ ఘటనపై బాధితురాలి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు భిక్నూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు, చైతన్య రెడ్డి పర్యవేక్షణలో భిక్నూర్ పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి నిందితుడి కోసం గాలింపు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా సీసీటీవీ దృశ్యాలు మరియు అత్యాధునిక సాంకేతిక ఆధారాలను అత్యంత చాకచక్యంగా విశ్లేషించిన పోలీసులు, నేరం జరిగిన 24 గంటల లోపే నిందితుడు గజ్జ స్వామి (54)ని భిక్నూర్ చర్చ్ గేట్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో నిందితుడు తాను చేసిన నేరాన్ని అంగీకరించగా, అతని వద్ద నుండి దోచుకున్న బంగారు ఆభరణాలు మరియు నేరానికి ఉపయోగించిన వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసు వివరాల్లోకి వెళ్తే:భిక్నూర్ గ్రామం గాజులపేట గల్లీకి చెందిన నిందితుడు గజ్జ స్వామి, అదే ప్రాంతంలో ఒంటరిగా నివసిస్తున్న ఉప్పరి లచ్చవ్వ కదలికలపై కొంతకాలంగా నిఘా పెట్టాడు. ఆమె ఒంటరిగా ఉండటం, పైగా ఒంటిపై బంగారం ధరించడాన్ని గమనించిన నిందితుడు, ఎలాగైనా ఆ సొత్తును దోచుకోవాలని పథకం రచించాడు. ఈ నెల 12వ తేదీ రాత్రి 8:30 గంటల సమయంలో, ఎవరూ గుర్తుపట్టకుండా ఉండేందుకు నిందితుడు ముందుగానే సిద్ధం చేసుకున్న మాస్క్ మరియు క్యాప్ ధరించి బాధితురాలి ఇంటిలోకి ప్రవేశించాడు. లోపలికి వెళ్లగానే ఎవరూ రాకుండా తలుపులు గడియపెట్టి, ఇంట్లో ఉన్న రోకలి బండతో బాధితురాలిపై విచక్షణారహితంగా దాడి చేశాడు. ఆమె తీవ్ర భయాందోళనకు గురైన సమయంలో, ఆమె మెడలో ఉన్న సుమారు 5 తులాల బంగారు ఆభరణాలను (పూస్తేల తాడు, గుండ్లు) బలవంతంగా లాక్కొని, బయట సిద్ధంగా ఉంచుకున్న తన బైక్‌పై వేగంగా పరారయ్యాడు. నిందితుడిని అరెస్ట్ చేసి, అనంతరం రిమాండ్‌కు తరలించడం జరిగింది.

నిందితుడి వివరాలు:గజ్జ స్వామి (54 సం:), నివాసం: గాజులపేట గల్లీ, భిక్నూర్ గ్రామం. స్వాధీనం చేసుకున్న వస్తువుల




వివరాలు: 1. 40 గ్రాముల బంగారు పూస్తేల తాడు 2. 10 గ్రాముల బంగారు గుండ్లు 3. నేరానికి ఉపయోగించిన బైక్ 4. మొబైల్ ఫోన్ 5. రోకలి బండ మరియు మాస్క్, క్యాప్ అత్యంత చాకచక్యంగా వ్యవహరించి, కేవలం 24 గంటల్లోనే కేసును ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేసిన సీఐ సంపత్ కుమార్, ఎస్ఐ అంజనేయులు మరియు వారి బృందాన్ని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారని కామారెడ్డి ఏఎస్పీ తెలిపారు.

## కడుపు నొప్పితో యువకుడు మృతి జొన్నగిరిలో విషాదం



**తుగ్గలి ఏప్రిల్ 13 (అఖండ భూమి న్యూస్:-):** తుగ్గలి మండలంలోని జొన్నగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో దిగువ చింతలకొండ గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కోనేటి శివ (23) అనే యువకుడు మృతి చెందాడు. అతనికి వివాహం కాలేదని కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం, శివకు గత ఐదేళ్ల క్రితం అపెండిక్స్ ఆపరేషన్ జరిగింది. అయితే అప్పుడప్పుడూ కడుపు నొప్పి బాధిస్తూ ఉండేది. ఈ రోజు ఉదయం కడుపు నొప్పి ఎక్కువగా వేధించడంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో అతను తీవ్ర నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఈ ఘటనపై మృతుని తండ్రి జగదీశ్వరయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు జొన్నగిరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## అంబేద్కర్ జయంతి నాడు గ్రామ సభ ప్రజలు తప్పనిసరిగా హాజరు కావాలి

**పంచాయతీ సెక్రెటరీ రామకృష్ణ**



**తుగ్గలి, ఏప్రిల్ 13 (అఖండ భూమి న్యూస్:-):** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా తుగ్గలి గ్రామంలో నేడు ప్రత్యేక గ్రామ సభను నిర్వహిస్తున్నట్లు గ్రామ పంచాయితీ సెక్రటరీ రామకృష్ణ తెలిపారు. గ్రామ సచివాలయం ఆవరణంలో ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశం స్పెషల్ ఆఫీసర్, తహశీల్దార్ ఎస్. రవి అధ్యక్షతన జరగనుంది. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడంతో పాటు గ్రామ అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలపై చర్చలు చేపట్టనున్నట్లు అధికారులు వెల్లడించారు. ముఖ్యంగా ప్రజలకు సంబంధించిన సమస్యలు, అభివృద్ధి పనుల ప్రాధాన్యత, ప్రభుత్వ పథకాల అమలు వంటి అంశాలు ఈ సభలో ప్రాధాన్యంగా చర్చించబడనున్నాయి. గ్రామ ప్రజలందరూ, ముఖ్యంగా ఓటర్లు తప్పనిసరిగా హాజరై తమ అభిప్రాయాలను వ్యక్తపరచాలని అధికారులు స్పష్టం చేశారు. గ్రామ అభివృద్ధి కోసం నిర్వహించే ఈ సభను నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

## ఆలమూరు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా చల్లా సతీష్



**ఆలమూరు,ఏప్రియల్ 13(అఖండ భూమి న్యూస్):**ఆలమూరు బార్ అసోసియేషన్ ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా జరిగాయి. బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ అధ్యక్షునిగా సీనియర్ న్యాయవాది ఎస్.కె షరీఫ్ ఎన్నికయ్యారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా చల్లా సతీష్, జాయింట్ సెక్రటరీగా గానుగుల శేషారావు, ఉపాధ్యక్షుడిగా కే ధనరాజు, కోశాధికారిగా బి విద్యా ప్రసన్న లు తమ ప్రత్యర్థులపై భారీ మెజార్టీతో విజయం సాధించారు. అదేవిధంగా మహిళ ప్రతినిధిగా పి రమ్యశ్రీ దుర్గ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన పాలకవర్గ ఎన్నికలలో విజయం సాధించిన వారిని పలువురు న్యాయవాదులు నాయకులు అభినందించారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలకు సిద్ధం



**తుగ్గలి, ఏప్రిల్ 13 (అఖండ భూమి న్యూస్):** నేడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా తుగ్గలి మండల కేంద్రంలో ఘనంగా కార్యక్రమాలునిర్వహించనున్నట్లు మండల టిడిపి అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయం సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఉదయం 11 గంటలకు జయంతి వేడుకలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పత్తికొండ శాసనసభ్యులు శ్రీ కె.ఈ. శ్యాంకుమార్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు, రాష్ట్ర నాయకులు, మండల స్థాయి నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, క్లస్టర్ ఇంచార్జ్‌లు, యూనిట్ ఇంచార్జ్‌లు, బూత్ ఇంచార్జ్‌లు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అంబేద్కర్ ఆలోచనలు, సేవలను స్మరించుకుంటూ సమాజానికి మార్గదర్శకంగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.

## భారత దేశ క్షేమము కొరకు ప్రార్థించిన మార్కాపురం జిల్లా దైవ సేవకులు





**దోర్నాల ఏప్రిల్ 13 (అఖండ భూమి న్యూస్):** మార్కాపురం జిల్లా మండల పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మంత్లీ మీటింగ్ హెబ్రోన్ ప్రార్థన మందిరము త్రిపురాంతకం లో జిల్లా అసోసియేషన్ ఎర్రగొండపాలెం కన్వీనర్ బిషప్ పి జే డగ్లస్ గారి ఆధ్వర్యంలో దేవునికి మహిమకరంగా జరిగింది. ముఖ్య అతిథిగా తెనాలి ప్రాంతము నుంచి విచ్చేసిన ఈరే మినిస్ట్రీస్ ప్రెసిడెంట్ బిషప్ కత్తెర సుధీర్ కుమార్ దైవ సందేశం అందిస్తూ సమాజములో అనేక ప్రాంతాలలో క్రైస్తవుల పట్ల జరుగుచున్న దాడులను బట్టి పాముల వలే వివేకము కలిగి పావురము వలే నిష్కపటులై యుండి అనేక ఆత్మలను రక్షించి భారత దేశ ప్రజలను పరలోక రాజ్యము చేర్చులాగున దైవసేవకులందరూ బోధిస్తూ మరియు దేశ క్షేమము కొరకు ప్రార్థించాలని ఉపదేశించడం జరిగింది. మార్కాపురం జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రెవరెండ్ డాక్టర్ నందిగం ఫ్రాంక్లిన్ ఎఫ్రాయిమ్ మాట్లాడుతూ దైవ సేవకులు అందరు ఐక్యత , ప్రేమ కలిగి , క్రీస్తు అడుగుజాడల్లో నడుస్తూ, అప్పగించిన పరిచర్య లో నమ్మకస్తులుగా ఉండాలని ప్రబోధించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ అసోసియేషన్ జిల్లా సెక్రటరీ రెవరెండ్ డాక్టర్ పులుకూరి ఆంద్రూస్, ట్రెజరర్ రెవరెండ్ ఓత్నీయేల్ మోజస్, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మరియు దోర్నాల మండల పాస్టర్స్ మరియు ఇవాంజెలిస్ట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బుట్టి పాల్ స్పర్జన్,ఎర్రగొండపాలెం నియోజకవర్గ పాస్టర్స్ యూనియన్ అధ్యక్షులు చేదురి లక్ష్మయ్య, ఎర్రగొండపాలెం మండల పాస్టర్స్ యూనియన్ సెక్రటరీ కొర్రప్రోలు మరియు బాబు, పాస్టర్ సింగా ఏసన్న, రెవరెండ్ బొప్పూరి ప్రభుదాస్, పాస్టర్ చెన్నయ్య, బరిగల జాన్ ప్రసాద్ రావు మరియు నాలుగు నియోజక వర్గముల నుంచి జిల్లా కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## గొలుగొండలో ముగిసిన జనాభా గణన-2027 శిక్షణా కార్యక్రమం

**-చీడిగుమ్మల ఉన్నత పాఠశాలలో మొదటి బ్యాచ్ పూర్తి**







**గొలుగొండ ఏప్రిల్ 13 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలంలోని చీడిగుమ్మల ఉన్నత పాఠశాలలో జనాభా గణన-2027కు సంబంధించి మూడు రోజుల పాటు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం మొదటి బ్యాచ్ విజయవంతంగా ముగిసింది. తహసీల్దార్ కాకర నూకరాజు మరియు ఎంపీడీవో శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఈ నెల 11 నుండి 13 వరకు జరిగిన ఈ శిక్షణలో మండలంలోని సూపర్వైజర్లు మరియు ఎన్యూమరేటర్లకు సమగ్రమైన అవగాహన కల్పించారు. ఏఎస్ఓ మీనా, మాస్టర్ ట్రైనర్లు ఎస్. నరసింహం మరియు ఎ. రమణమూర్తి పాల్గొని, జనాభా గణన ప్రక్రియలో పాటించాల్సిన నిబంధనలు, సాంకేతిక అంశాలు మరియు క్షేత్రస్థాయిలో సమాచార సేకరణలో అనుసరించాల్సిన పద్ధతులపై శిక్షణార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. రాబోయే జనాభా గణనను అత్యంత పారదర్శకంగా, ఎటువంటి పొరపాట్లు లేకుండా పూర్తి చేసేందుకు వీలుగా ఈ శిక్షణ ఎంతగానో దోహదపడుతుందని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు. ప్రతి ఎన్యూమరేటర్ నిబంధనల ప్రకారం సమాచారాన్ని సేకరించాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ గణన ప్రక్రియను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని సూపర్వైజర్లు, ఎన్యూమరేటర్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## శిలాఫలకానికే పరిమితం అయిన ఆరెగూడెం గ్రామపంచాయతీ భవనం

**పిల్లర్ల గుంతలు తీసి భవన నిర్మాణం చేయకుండా వదిలేశారు...**

**సిపిఎం ఆరోపణ....**








**మోట కొండూరు ఏప్రిల్ 13. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని ఆరెగూడెం గ్రామ పంచాయతీ భవన నిర్మాణం కోసం వేసిన శిలాఫలకం శిథిలవస్థకు చేరుకుంటున్న నేటికీ నిర్మాణం జరగకపోవడం దురదృష్టకరమని సిపిఎం మండల కార్యదర్శి కొల్లూరు ఆంజనేయులు అన్నారు. సోమవారం నాడు మోటకొండూర్ మండలంలోని ఆరెగూడెం గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పేరు పోయిన పలు సమస్యలను ఈ సందర్భంగా సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామపంచాయతీ భవన నిర్మాణం కోసం పిల్లర్ల గుంతలు తీసి, భవన నిర్మాణాన్ని మరిచారని ఆరోపించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2023 సంవత్సరంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. ఆ ప్రాంతంలో పిల్లర్ గుంతలు తీసి మూడు సంవత్సరాల పైచిలుకు అయిన ఇప్పటివరకు పనులు ప్రారంభించకపోవడం విచారకరమని అన్నారు. వెంటనే భవన నిర్మాణాన్ని పూర్తిస్థాయిలో నిర్మాణం కోసం కృషి చేయాలని డిమాండ్ చేశారు. గ్రామంలో కొంత మేరకే ఉన్న అంతర్గత మురుగు కాలువ నీరు స్థానిక పోచమ్మ గుడి నుండి, బొడ్రాయి వరకు మురుగునీరు నిలిచి దుర్వాసన వస్తుందని అన్నారు. మురుగు వాసన తీర్చలేక ప్రజలు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం నెలకొన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే అంతర్గత మురుగు కాలువ నిర్మాణం కోసం కృషి చేయాలని కోరారు. గ్రామంలో పూర్తిస్థాయి అంతర్గత నిర్మాణం లేకుండా ప్రజలు పడుతున్న ఇబ్బందులను స్థానిక ఎమ్మెల్యే గుర్తించి, అపరిస్కూలంగా ఉన్న సమస్యల పరిష్కారం కోసం కూర్చుయ్యాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి కొల్లూరు రమేష్, మండల నాయకులు సుధాకర్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు శ్రీహరి, నాయకులు నగేష్, నాగరాజు, గాదగాని రుక్కమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాలు పోతే గాని స్పందించరా

**-ప్రమాదం పొంచి ఉందని తెలిసినా..**

**-విద్యుత్ అధికారుల నిలువెత్తు నిర్లక్ష్యం..**



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ ఏప్రిల్ 13 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణం మామిడిపల్లి సెయింట్ పాల్ స్కూల్ వద్ద గుర్తుతెలియని గూడ్స్ వాహనం తగిలి సిమెంటు విద్యుత్ సిమెంట్ స్తంభం దెబ్బతిని, ఒకపక్కకు వంగిపోయి కూలడానికి సిద్ధంగా ఉన్న విద్యుత్ అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జరగారాని సంఘటన ఏదైనా జరిగితే ఎవరు బాధ్యులని ప్రశ్నిస్తున్నారు. ఎవరి ప్రాణాలకు హామీ జరగకముందే నూతన సిమెంటు విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. గతంలో అనేకసార్లు ఫిర్యాదు చేసిన విద్యుత్ అధికారులు పట్టించుకోవడంలేదని వాపోతున్నారు. స్కూల్ బస్సు పై పడితే భారీ ఎత్తున ప్రాణనష్టం జరిగే అవకాశం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. విద్యుత్ అధికారులు చేయవలసిన పనికి వారే కొర్రీలు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత మూడు సంవత్సరాల క్రితం బైపాస్ రోడ్డు నిర్మాణం సమయంలో ధ్వంసమైన విద్యుత్ స్తంభం నేలకొరిగేలా ఉందని, ప్రాణ నష్టం సంభవించే అవకాశం ఉందని అనేకసార్లు విద్యుత్ అధికారులకు ఫిర్యాదులు ఇచ్చిన సమస్య పరిష్కరించడం లేదని, ఏదైనా సంఘటన జరిగితే విద్యుత్ అధికారులే బాధ్యత వహించాలని స్థానికులు పేర్కొంటున్నారు.

## డాక్టర్ ఉడుముల అంజిరెడ్డి కి యం.పి మాగుంట అభినందన



**యర్రగొండపాలెం ఏప్రిల్ 13 (అఖండ భూమి న్యూస్):** పెద్దారవీడు మండలం ఓబులక్కపల్లి గ్రామం పి.యం. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేస్తూ,ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుండి తెలుగు సాహిత్యరంగంలో పరిశోధన చేసి ఇటీవల డాక్టరేట్ డిగ్రీ అందుకున్న ఉడుముల అంజిరెడ్డిని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి అభినందించారు. మార్కాపురం జిల్లాగా ఏర్పడిన తరువాత తెలుగు సాహిత్యరంగంలో అత్యున్నత డాక్టరేట్ డిగ్రీ అందుకున్న తొలి పరిశోధకునిగా డా యు.అంజిరెడ్డిని యం.పి మాగుంట అభివర్ణించారు ఇంతటితో ఆగకుండా సాహిత్యరంగంలో మరింత కృషి చేస్తూ పాఠశాలస్థాయి నుండే విద్యార్థులకు మాతృభాషపై అభిమానాన్ని నూరిపొయ్యాలని, దేశభాషలలో మాతృభాష తెలుగుకు మరింత గౌరవం కలిగేలా తెలుగు ఉపాధ్యాయులు కృషి చెయ్యాలని యం.పి మాగుంట శ్రీనివాసులురెడ్డి అన్నారు. ప్రస్తుత మార్కాపురం జిల్లాలో దాదాపు పదిమందికి పైగా తెలుగు పరిశోధనా రంగంలో కృషి చేస్తుండడం సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. యం.పి మాగుంటతో పాటు పెద్దారవీడు మండల ప్రజాప్రతినిధులు గొట్టం శ్రీనివాసరెడ్డి, దుగ్గెంపూడి కొండారెడ్డి, ఇండ్లా రామకృష్ణారెడ్డి, శ్రీసాధన డిగ్రీ కళాశాల ప్రాచార్యులు డాక్టర్ కప్పగంతుల మధుసూదన్, రాష్ట్రీయ ఉపాధ్యాయ పండితపరిషత్ జిల్లా కోశాధికారి వరికూటి చంద్రశేఖరరెడ్డి తదితరులు డాక్టర్ ఉడుముల అంజిరెడ్డిని అభినందించారు.

## ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనార్టీ జేపసీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని జయప్రదం చేయండి



**ఏప్రిల్ 13 (అఖండ భూమి న్యూస్):** మార్కాపురం జిల్లా స్టాఫర్ భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, సమానత్వం, సామాజిక న్యాయం, సౌభ్రాతృత్వం సామాజిక సమరశీలతకు ప్రతీక అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనార్టీ ప్రజాసంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఉదయం 9 గంటలకు యర్రగొండపాలెం పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించబడును. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల అలంకరణ అనంతరం పంచాయతీ ఆఫీస్ దగ్గర భారీ బహిరంగ సభా కార్యక్రమం జరుగును. కార్యక్రమంలో ముఖ్యవక్తలుగా తెలంగాణ రాష్ట్ర విద్యావంతుల వేదిక అధ్యక్షులు అంబటి నాగయ్య, ప్రజా గాయకులు చుక్క రామ నరసయ్య, బృందంచే సాంస్కృతి కార్యక్రమాలు కలవు.కావున ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని జయప్రదం చేయగలరని ప్రతి ఒక్కరిని పేరుపేరునా ఆహ్వానిస్తున్నాం. మీరు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము. ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనారిటీ, ప్రజాసంఘాల ఐక్యవేదిక జేపసీ యర్రగొండపాలెం నియోజకవర్గశీ వారు అందరినీ ప్రత్యేకంగా ఆహ్వానించారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559